తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 20-02-2024 | పేజీల్-12

## జవహర్‌నగర్ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం

### మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

హైదరాబాద్,ఫిబ్రవరి19: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ మేయర్ పై అసమ్మతి వర్గం పెట్టిన అవిశ్వాసం తీర్మానం గెలిచింది. దీంతో మేయర్ మేకల కావ్యపై పదవి నుంచి దిగిపోయారు. జవహర్ నగర్ నగరపాలక సంస్థలో మేయర్ సహా 28 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అవిశ్వాసం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. 20 మంది సభ్యులు మేయర్ మేకల కావ్యకు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ఆమె పదవిని కోల్పోయారు. అవిశ్వాస తీర్మానం వివరాలను ఆర్డీవో అధికారికంగా ప్రకటించారు.అవిశ్వాస తీర్మానం సమయంలో

మిగతా 2లో..

## సార్ మమ్మల్ని ఆదుకోండి..

### సీఎం రేవంత్‌కు 2008 డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన

హైదరాబాద్,ఫిబ్రవరి19: 2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ

మిగతా 2లో..

## ప్రభుత్వ విప్‌కు తృటిలోతప్పిన పెను ప్రమాదం

**జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్యే అడ్లూరి వాహనం బోల్తా అడ్లూరి లక్ష్మణ్ కు స్వల్ప గాయాలు**

హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట వద్ద.. ఎమ్మెల్యే అడ్లూరి వాహనం బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సమయంలో అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు పలువురు కారులోనే ఉన్నారు. వారికి స్వల్ప గాయాలవ్వగా..

మిగతా 2లో..

## లాస్ ఏంజిల్స్‌లో 'మెగాస్టార్' చిరంజీవికి ఘన సన్మానం!

లాస్‌ఏంజిల్స్,ఫిబ్రవరి19: కేంద్ర ప్రభుత్వం టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి 'పద్మ విభూషణ్' పురస్కారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. సినీ కళామతల్లికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరుకు దేశంలో రెండో అత్యున్నత పౌర పురస్కారం దక్కింది. దేశరాజధాని ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా చిరంజీవి ఈ అవార్డును అందుకోనున్నారు. ఇప్పటికే పద్మవిభూషణుడు చిరంజీవిని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సత్కరించగా.. తాజాగా లాస్ ఏంజిల్స్‌లో తెలుగు అభిమానులు కూడా ఘనంగా సన్మానించారు.అమెరికాలోని మెగా ఫాన్స్ 'మెగా

మిగతా 2లో..



## మేడారానికి పోటెత్తిన భక్తులు

### ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసిన అధికారులు

**ఒండేళ్లకు ఒక్కసారి జరిగే అతి పెద్ద గిరిజన మేడారం జాతరకు భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి టీఎస్‌ఆర్టీసీ స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. రాష్ట్రము నలుమూలల నుంచి మేడారం చేరుకునేందుకు ప్రత్యేక రవాణా సదుపాయాలను కల్పించింది. ఖమ్మం, వరంగల్ బస్టాండ్లలో ప్రత్యేక క్యూలు సిద్ధం చేశారు అధికారులు. ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు సమయం ఆసన్నమైంది.**

మేడారం మహాజాతర ఎల్లుండి నుంచి ప్రారంభం కానుంది. దానిలో భాగంగా.. నాలుగు రోజులు ముందుగానే మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది టీఎస్ఆర్టీసీ. ఆదివారం నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ అధికారులు.. ఖమ్మం రీజియన్ నుండి 494 సర్వీసుల ఏర్పాటు చేశారు. మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మం రీజియన్‌లోని ఏడు డిపోల పరిధిలో 11 టీఎస్ఆర్టీసీ పాయింట్ల దగ్గర మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులు వారం రోజులుగా దృష్టి సారించారు. ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు,

మిగతా 2లో..

## ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

### సోనియా, ఖర్గేలకు కవిత లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి19:
ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని

మిగతా 2లో..



## మంత్రి ఉత్తమ్ ప్రెసెంటేషన్‌తో హరీష్ దిమ్మతిరిగింది



### ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపై చర్యలు తప్పవు

### 70 రోజుల్లో 30 వేళా ఉద్యోగాలు ఇచ్చాం

### ఎమ్మెల్సీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్

హైదరాబాద్,ఫిబ్రవరి19: మంత్రి ఉత్తమ్ ప్రసెంటిషన్ తో హరీష్ రావు దిమ్మతిరిగి పోయిందని ఎమ్మెల్సీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా పాలన అంటే ఏంటో 70 రోజుల పాలన చూస్తే అర్థం అవుతుందన్నారు. పదేళ్ల కార్పొరేట్ పాలన లభించిందన్నారు. మంత్రులు శాఖల వారీగా సమీక్ష చేస్తుంటే అవినీతి బయటకొస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ ప్రసెంటిషన్ తో హరీష్ దిమ్మతిరిగి పోయిందని తెలిపారు. లక్ష 25 వేళా కోట్లు కాళేశ్వరం మీద ఖర్చు చేశారన్నారు. మేడిగడ్డ బీటలు భారిందన్నారు. మేము కట్టిన ప్రాజెక్టు లు చిన్న పగుళ్లు కూడా రాలేదు 70 రోజుల్లో 30 వేళా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ దోపిడీ బయట పెడితే%శా% కేసీఆర్ అబద్ధపు మాటలు మట్లాడుతున్నారని

మిగతా 2లో..

# జవహర్‌నగర్ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం

మొదటిపేజీ తరువాయి..

జవహర్ నగర్ లో రాజకీయం వేడెక్కింది. అసమ్మతి వర్గం 20 మంది కార్పొరేటర్లు స్పెషల్ వాహనంలో అవిశ్వాస తీర్మాన పరీక్షకు హాజరయ్యారు. కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ చేపట్టారు. మొత్తం జవహర్ నగర్ కార్పొరేషన్ లో మొత్తం 28 మంది కార్పొరేట్లు ఉన్నారు. కానీ అనారోగ్యంతో 16వ డివిజన్ కార్పొరేటర్ మరణించారు. దీంతో మిగిలిన 27 మందితో ఓటింగ్ నిర్వహించారు. అందుకే 20 మంది మేయర్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. అవిశ్వాస తీర్మానాన్ని బలపర్చారు. 20 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారని ఆర్డీవో వెంకట ఉపేందర్ ప్రకటించారు.ఈ వివరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు. అవిశ్వాస తీర్మానం వేళ జవహర్‌నగర్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పదవి కోల్పోవడంతో కార్పొరేషన్ కార్యాలయం నుంచి మేయర్ కావ్య వెళ్లిపోయారు. తనపై కారణంలేకుండానే అవిశ్వాస తీర్మానం పెట్టారని ఆరోపించారు. తమ స్వలాభం కోసం కొందరు కార్పొరేటర్లు ఈ పని చేశారని విమర్శించారు.

### మంత్రి ఉత్తమ్ ప్రెసెంటేషన్‌తో
# హరీష్ దిమ్మతిరిగింది

మొదటిపేజీ తరువాయి..

కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపై చర్యలు ఉంటాయన్నారు. విద్యా, వైద్యరంగం మెరుగుపర్చడం కోసం ఓ కమిషన్ వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా సాగుతున్న విషయం



తెలిసిందే.. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తూ శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. దీర్ఘకాలిక చర్చలో భాగంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మేము మాట్లాడుతుంటే ఇంకో సభ్యులకు అనుమతి ఇవ్వకండి.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సత్యదూరమైన విషయాలు బుక్ లో పొందుపరిచారు అని పేర్కొన్నారు. ఆయకట్టు రెండు చోట్ల రెండు రకాలుగా చెప్పారు.. వాస్తవం మాత్రం ఇంకోలా. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 2014కి ముందు అంటే నిజాంకి ముందు ఆ తర్వాత అని చెప్పారు. ఇక, నిజాం అప్పటి నుంచి నిధులు ఖర్చు పెట్టారా?.. రాయలసీమ లిఫ్ట్ గురించి అబద్ధాలు రాశారు అంటూ హరీశ్ రావు అన్నారు.. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇస్తూ.. హరీష్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్, జగన్ అనేక సందర్భాల్లో నీటి వాటాపై చర్చించారు.. కేంద్రం నుంచి లేఖ వచ్చింది అపెక్స్‌లో పాల్గొనండి అని అన్నారు. అప్పుడు అభ్యంతరం చెప్తే రాయలసీమ ప్రాజెక్టు ఆగేది.. మీటింగ్ కి పోకుండా టెండర్ అయిపోయే వరకూ చూశారు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు రీకౌంటర్ ఇచ్చారు.. వైట్ పేపర్ కాదు ఫాల్స్ పేపర్ ఇది అంటూ. ఎన్నికల్లో గోబెల్స్ ప్రచారం చేశారు.. సభలో కూడా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు అప్పగిస్తామన్నారు.

# ప్రభుత్వ విప్‌కు తృటిలోతప్పిన పెను ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.మరోవైపు ఏపీలో అద్దంకి టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు కూడా తృటిలో పెనుప్రమాదం తప్పింది. ఆదివారం విజయవాడ నుంచి హైదరాబాద్ కు కారులో వెళ్తున్న క్రమంలో తెలంగాణలోని సూర్యపేట వద్దద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన వెంటనే కారులో బెలూన్స్ తెరచుకోవడంతో పెనుప్రమాదం తప్పిందని రవి అనుచరులు చెబుతున్నారు. ఆ తర్వాత గొట్టిపాటి రవి మరోకారులో హైదరాబాద్ కు బయల్దేరి వెళ్లారు.

## లాస్ ఏంజిల్స్‌లో 'మెగాస్టార్' చిరంజీవికి ఘన సన్మానం!

మొదటిపేజీ తరువాయి..

ఫెలిసిటేషన్ ఈవెంట్‌ను ఆదివారం లాస్ ఏంజిల్స్‌లో నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో 'పద్మ విభూషణ్' గ్రహీత చిరంజీవిని ఘనంగా సత్కరించారు. పుష్ప గుచ్చాలు ఇచ్చి.. శాలువాలతో చిరుకి తెలుగు ఫాన్స్, మెగా ఫాన్స్ సన్మానం చేశారు. తనను సత్కరించిన అభిమానులకు మెగాస్టార్ ధన్యవాదాలు చెప్పారు. తనపై కురిపిస్తున్న ఈ ప్రేమ, అభిమానానికి చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖలు రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి కవిత విజ్ఞప్తి చేశారు.

# మేడారానికి పోటెత్తిన భక్తులు

మొదటిపేజీ తరువాయి..

ఇల్లెందు, చర్ల, టేకులపల్లి, పాల్వంచ, మంగపేట, వెంకటాపురం, ఏటూరునాగారం నుంచి మేడారం జాతరకు స్పెషల్ బస్సులు నడుపుతున్నారు.మేడారం వెళ్లేందుకు మణుగూరు ఏటూరు నాగారం మీదుగా కొన్ని సర్వీసులు.. ఇల్లెందు- గుండాల మీదుగా మరికొన్ని బస్సులు నడిపేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. మరోవైపు.. జాతర పాయింట్ల వద్ద ప్రత్యేకంగా చలువ పందిళ్లు, టెంట్లు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు సమాచారం అందించేందుకు ఆయా పాయింట్లలో 450 మంది సిబ్బందిని కేటాయించారు. మహలక్ష్మి పథకం అమల్లో ఉన్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రెండు లక్షల మంది మహిళలు మేడారం జాతరకు వెళ్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. అటు.. వరంగల్ నుంచి కూడా మేడారం జాతరకు 6వేల ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. 51 ప్రాంతాల్లో పికపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. 30 లక్షల మందిని మేడారం జాతరకు తరలించడమే లక్ష్యంగా పెట్టుకుంది ఆర్టీసీ. సుమారు 15వేల మంది ఆర్టీసీ సిబ్బంది మేడారం జాతర విధులు నిర్వహించనున్నారు. ఇదిలావుంటే.. జాతరకు ముందే మేడారానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఆదివారం ఒక్కరోజే మూడు లక్షల పైగా భక్తులు మేడారం దర్శనానికి తరలి వెళ్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మేడారానికి వచ్చే మూడు మార్గాల్లో ప్రత్యేక భద్రతతోపాటు.. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడికక్కడే పార్కింగ్ ఏర్పాట్లు చేశారు పోలీసులు.

# సార్ మమ్మల్ని ఆదుకోండి..

మొదటిపేజీ తరువాయి..

చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. 2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటీషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

### ఛత్రపతి శివాజీ మహారాజ్
## విగ్రహాన్ని ఆవిష్కరించిన మారుతి కిరణ్ బూనేటి



**పరిగి, ఫిబ్రవరి 01: (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా, పూదూర్ మండలం, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామం లో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి ఆవిష్కరించారు. 500 సంవత్సరాల చరిత్ర గల రాకంచెర్ల యోగానంద నరసింహ క్షేత్ర పీఠానికి అనుబంధంగా ఉన్న పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మొదటి విగ్రహ ఆవిష్కరణ అనంతరం మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ప్రతి హిందువును చైతన్య పరచడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్

**పరిగి, ఫిబ్రవరి 19: (ప్రజా జ్యోతి)** పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని సోమవారం నూతనంగా పరిగి బదిలీ పై వచ్చిన మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పరిగి పురపాలక సంఘం లోని పలు విషయాలపై మాట్లాడుతూ పరిగి పట్టణమును మరింత అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.



## వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర

– కాళికాదేవి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
– మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
– భారీ పోలీసు భద్రత మధ్య శోభయాత్ర





**తాండూర్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :–** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని తాండూర్ పట్టణంలో వైభవంగా శోభ యాత్ర నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ళ దీప లు హాజరయ్యారు. పట్టణంలోని శ్రీ కాళికాదేవి ఆలయ వద్ద ప్రారంభమైన శివాజీ మహారాజ్ శోభయాత్ర శివాజీ చైక్ కొరకు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఎందరో అభాగ్యులకు ఆసరాగా నిలిచారని పేదలు రైతుల పక్షాన నిలిచిన మహా వీరుడు అన్నారు. ఆనాటి రాచరికపు రాజులను ఎదిరించి యుద్ధంలో విజయం సాధించి మరాఠాల సామ్రాజ్యాన్ని స్థాపించిన మహా వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని గుర్తు చేశారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ఇంత గొప్పగా శోభ యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్లు మురళీకృష్ణ గౌడ్, రాజు గౌడ్, ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్,నీరజ రెడ్డి, రత్నమాల, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ బాలరెడ్డి,పట్లోళ్ళ నర్సింలు, ఇందర్ చెడ్ రాజు రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## ఈనెల 21 బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాక

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేద్దాం
– కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా

**కొడంగల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈనెల 21 బుధవారం నాడు కోస్గి మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున తరలి రావాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.



### కోస్గిలో నిర్వహించే సీఎం కార్యక్రమానికి
## అధికారులు అంతా అందుబాటులో ఉండాలి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 21న కోస్గిలో నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి జిల్లాకు అధికారులందరు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయ–ణరెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అధికారుల నిర్దేశించి మాట్లాడుతూ... ఫిబ్రవరి 21న కోస్గి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్లు భవనాలు, నీటిపారుదల, మిషన్ భగీరథ, ఎస్సీ, ఎస్టీ విభాగాల అధికారులతో సంక్షేమ శాఖలకు సంబంధించిన అధికారులు స్పష్టమైన సమాచారాలతో ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధించిన శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, లింగ్యానాయక్ లు ప్రజల నుండి 129 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో అధికంగా రెవెన్యూ సమస్యలపై అర్జీలు రాగా పెన్షన్లు, భూమి కొలతలు, వ్యవసాయ, పంచాయతీ సమస్యలపై అర్జీలు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### బషీరాబాద్ మండలంలో ఘనంగా
## చత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు

– మొగులు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాటయోధుడు
– మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్



**బషీరాబాద్ ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలంలో సోమవారం రోజు నీళ్లపల్లి, గోట్టిగా, కొర్వీచెడ్, వివిధ గ్రామాలలో పోరాట యోధుడు హిందూ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనకాల హనుమాన్ మందిర్ నుంచి శోభాయాత్రతో డీజే లతో జై చత్రపతి శివాజీ నినాదాలతో యువత కేరింతలతో జెండాలతో డ్యాన్సులు చేసుకుంటూ హనుమాన్ టెంపుల్ కు చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి పూజచేయడంజరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మొగులు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాటయోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు, భారతదేశాన్ని ఏకతాటి పైకి నిలిపిన హిందూ ధర్మ రక్షకుడు శివాజీ అని య–ువకులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎంపిటిసిరేఖ పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, శేఖర్ సార్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 4న నేషనల్ ఓపెన్ కరాటి
## కుంపు పోటీలలో ప్రతిభ చూపిన బుడోకాయ్ విద్యార్థిని విద్యార్థు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి )** 4%ష్ట్ర% నేషనల్ ఓపెన్ కరాటే మరియు కుంపు ఛాంపియన్ షిప్ పోటీలను యూసుఫ్ గూడా ప్రాంతంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ ఆర్ ఎస్ కె ఏ చైర్మన్ పర్యవేక్షణలో ఎన్ లక్ష్మీ సామ్రాజ్యం ఆర్ ఎస్ కె ఏ ఫౌండర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కామేశ్వరరావు సమక్షంలో బుడోకాయ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 30 మంది విద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన 4%ష్ట్ర% నేషనల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫు పోటీలలో 30 మంది బంగారు పతకాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా బుడోకాయ్ మాస్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులలో కట్టా తేజశ్రీ పోటీ చేసిన రెండు విభాగాలలో బంగారు పతకాలను సాధించడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వారిని ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం కరాటే లక్ష్మి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు.

## ఘనంగా మహా యోధుడు శ్రీశ్రీశ్రీ చత్రపతి జయంతి వేడుకలు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 19 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఘనంగా 394.వ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పూనంస్కరించుకొని చిత్ర పటానికి పూలమాలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ స్థానిక యువకుడు ఇప్పపల్లి చంద్రయ్య మాట్లాడుతూ. భారతదేశన సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భారత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వెన్న తెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు అందరిలో ఉత్సాహాన్ని నింపుతాయి. ఆయన నిర్మించిన కోటలు వీరత్వాన్ని ప్రతిధ్వనింపజేస్తాయి. శివజీ మహారాజ్ మహారాష్ట్రలోనే కాకుండా మొత్తం దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన గౌరవనీయమైన రాజులలో ఒకరు. ప్రతి సంవత్సరం మరాఠా పాలకుడి జయంతిని వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన శివాజీ జయంతిని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఈ యోధుడికి నివాళులర్పించడానికి భారీఎత్తున వేడుకలు జరుగుతాయి. నేడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి. శివాజీ జయంతి: చరిత్ర, ప్రాముఖ్యత, వాస్తవాలు మొదట శివాజీ జయంతిని జరుపుకోవడం ప్రారంభించిన ప్రముఖ సామాజిక సేవకుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 1870లో రాయగఢ్ కోటలో ఆయన సమాధిని కనుగొన్న తర్వాత ఆయన జయంతిని తొలిసారిగా జరుపుకున్నారు. శివాజీ ఒక లౌకిక వ్యక్తిత్వం కలిగిన రాజు, అతను స్వతహాగా హిందువు అయినప్పటికీ ఇతర మతాలను సమానంగా ఆదరించాడు. నావికాదళం యొక్క ప్రాముఖ్యతను మొదట గుర్తించిన గొప్ప మరాఠా రాజు శివాజీ అని మరియు భారత నావికాదళ పితామహుడిగా పేరొందాడని చెబుతారు. సముద్ర తీరాన్ని మరియు తన కోటలను రక్షించడానికి శివాజీ నౌకాదళాన్ని స్థాపించాడు. ధైర్యవంతుడు మరియు వీరోచిత వ్యక్తి కూడా పండితులకు మరియు మేధావులకు గౌరవంగా నమస్కరిస్తాడు. ఎందుకంటే ధైర్యం కూడా జ్ఞానం మరియు విచక్షణ నుండి వస్తుంది. ఒక చిన్న మైలురాయిని చేరుకోవడానికి తీసుకున్న చిన్న అడుగు, తర్వాత పెద్ద లక్ష్యాన్ని సాధించడంలో మీకు సహాయపడుతుంది. మనం నివసించే ప్రాంత చరిత్ర, మన పూర్వీకుల చరిత్ర తెలుసుకోవాలి. ప్రతి వ్యక్తి విద్యను పొందాలి, ఎందుకంటే యుద్ధ సమయంలో బలవంతంగా పొందని వస్తువును జ్ఞానం మరియు ఉపాయంతో పొందవచ్చు మరియు విద్య ద్వారా జ్ఞానం లభిస్తుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇప్పపల్లి చంద్రయ్య, శ్రీశైలం, కర్నే రమేష్, నంచర్ల వెంకటేష్, ఇప్పాయిపల్లి చందు, సున్నల శివ, కర్నే మహేష్, గోరింక మహేష్, కటికే మోహన్, సున్నల రవి, హనుమంతు, ఈ వెంకీ, నంచర్ల వెంకటేష్, దారముని అంజి, ఎడ్ల లాలు, బైరం జనార్ధన్, జోగు సతీష్ సున్నల శ్రీనివాస్మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎడిటింగ్ మాటలతో తప్పుడు ప్రచారాలు చేయొద్దు

– నా పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

– వెంకట్ రెడ్డి హెఆర్పి జిల్లా అధ్యక్షులు



**పరిగి, ఫిబ్రవరి 19: (ప్రజా జ్యోతి)** అక్రమంగా మైనింగ్ వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం అని వెంకట్ రెడ్డి హెఆర్పి జిల్లా అధ్యక్షులు సోమవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. కావాలని ఈ విషయంలో ఎలాగైనా నన్ను ఇరికి%శీ%చాలని గతంలో నాకు సిదిక్ మధ్యలో జరిగిన సంభాషణ రికార్డును తీసి దానిని ఎడిటింగ్ చేసి అతనికి మైనింగ్ విషయంలో లంచం అడిగినట్లు నన్ను అపఖ్యాతి చేయాలని చేస్తున్నారని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు వివరిస్తూ ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సిద్ధిక్ ఈనెల 6 న ఆదివారం పరిగిలో అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్న విషయాన్నీ పరిగి తహిసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో అతని మైనింగ్ నిర్వహిస్తున్న వాహనాలను నిలిపవేసారని అన్నారు. ఈ విషయాన్నీ మనుసులో పెట్టుకొని గత నాలుగు నెలల క్రితం గోవిందపూర్ గ్రామానికి సంబంధించి ఒక భూమి అమ్మకాల విషయంలో గోవిందా పూర్ సర్పంచ్ వెంకటరడ్డికి, నాకు కలిపి 50000 కమిషన్ రావల్సి ఉండగా అ విషయాన్ని ఎప్పుడు అడిగిన ఇవ్వకుండా నా బండ్లు నడవడంలేదు, తర్వాత ఇస్తా 50000 బదులుగా 30000 ఇస్తా అన్నాడని తెలిపారు. అప్పుడు అతనితో నేను మాట్లాడిన సందర్భం పరిగిలో ఎవరి బండ్లు నడవకపోతే ని బండ్లు నడుస్తాయి, ని దగ్గర బండికి సంబందించిన అన్ని పేపర్స్ ఉంటే ఎవరితో ఐనా మాట్లాడుదాం, నువ్వు లీగల్ గా ఉంటే నేను నీకు సపోర్ట్ చేస్తా అది, ఎస్ఐ, సిఐ, లేక డియస్పి గాని చివరగా పరిగి ఎమ్మెల్యే తో నైన మాట్లాడుదాం అని, నేను నీకు సపోర్ట్ గా ఉంటానని అతనితో మాట్లాడానని అన్నారు. అంతే తప్ప అతనితో మైనింగ్ విషయంలో డబ్బులు అడగడం అనేది పూర్తిగా అవాస్తవం దీనికి ఖండితున్నానని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలు పూర్తిగా అవాస్తవం అని పేర్కొన్నారు. అంతే తప్ప అతనితో మైనింగ్ విషయంలో డబ్బులు అడగడం అనేది పూర్తిగా అవాస్తవం దీనికి ఖండితున్నానని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలు పూర్తిగా అవాస్తవం అని పేర్కొన్నారు.

## ఘనంగా వ్యాపారవేత కోహిర్ రాజు కుమారుని జన్మదిన వేడుకలు

### శీనన్న యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి19:.** ప్రముఖ వ్యాపారవేత కోహిర్ రాజు కుమారుడు కోహిర్ ఉదయ్ కిరణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు జన్మదినం సందర్భంగా కోహిర్ శీనన్న యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన రక్త నిధి కేంద్రం వారు రక్తాన్ని స్వీకరించారు. పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన యువకులు అలాగే వివిధ గ్రామాల యు-ువకులు పెద్ద ఎత్తున పాల్గొని 40 మంది యువకులు రక్తాన్ని దానం చేశారు. అనంతరం కోహిర్ రాజు కోహిర్ శ్రీనివాస్ ప్రముఖ జ్యోతిష్యులు విశ్వం పంతులు బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ సమక్షంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం. సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో.. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందనారు. గ్రామాలలో యువకులు రక్తదానం అవగాహన కల్పించి రక్తదాతలుగ ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రేగోండి లింగేష్ చైతన్య నగర్ లాలూ మంబాపూర్ ధనరాజ్ దుగపూరు శీను రామస్వామి మన్నాన్పల్లి. రవి. కోహిర్ శీనన్న యువసేన సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులు వైద్య ఆరోగ్యశాఖలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలి

– ఇండికేషన్ లేకుండా కోత కాన్పులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):** జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు అన్నింటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో కాన్పులు చేసేవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని రిజిస్ట్రేషన్ లేని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రుల వారు గైనకాలజిస్టులు చేసిన కాన్పుల వివరములను వెంటనే ఈ బర్త్ పోర్టల్ లో ఎంట్రి చేయాలన్నారు. ప్రాధాన్యతగా అన్ని సహజ కాన్పులు చేసేటట్టు చూడాలన్నారు. ఇండికేషన్ లేకుండా అనవసరంగా కోత కాన్పులు అనగా సిజేరియన్ కాన్పులు నిర్వహించరాదని చెప్పారు. అనవసర సిజేరియన్ కాన్పులు చేసినచో ఆసుపత్రి పైన సంబంధిత గైనకాలజిస్ట్ పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడనని హెచ్చరించారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

– జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):** జిల్లా స్థాయి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు తెలిపారు. వ్యాసరచన , నినాదాలు, పోస్టర్ మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేను రాత్రిపూట మిలినియర్ గా మారినట్లయితే , నేను ఆ డబ్బును ఎలా ఉపయోగించగలను “ అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించడం జరుగుతుందని, 300 పదాలతో ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు. “సమ్మేళనం యొక్క పొదుపు శక్తి “ అనే అంశంపై నినాదాల పోటీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టర్ ఊటీ “ డిజిటల్, సైబర్ పరిశుభ్రత “ అనే అంశంపై చేతితో డ్రా లేదా డిజిటల్ గా కానీ ఇంగ్లీష్, తెలుగు , హిందీ భాషల్లో వేయవచ్చునని అన్నారు. పాల్గొనే వారి పేరు, పబ్లిక్ , ప్రైవేట్ , పాఠశాల కళాశాల పేరు, పాల్గొనే వారి వయసు, ఫోన్ నెంబర్, పార్టిసిపేట్ గార్డియన్ పేరు దరఖాస్తులో పేర్కొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ మూడు పోటీలలోని విజేతలకు బహుమతి , సర్టిఫికెట్ ప్రధానం అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో బహుమతి, సర్టిఫికెట్ తో పాటు సన్మానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు, విద్యా సంస్థల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనేందుకు ఈనెల 22 సాయంత్రం 5 గంటల లోపు లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ మెయిల్ ldm.vikarabad@gmail.com కు వ్యాసం, నినాదం, పోస్టర్ల వివరాలు పంపించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలి

### – రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** సద్గురు సేవాలాల్ మహారాజ్ భావాలను, ఆశయాలను అనుసరించి ప్రజలు ముందుకు సాగాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ నారాయ-ణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి లతో కలిసి భోగ్ బండార్ పూజా కార్యక్రమంలో శాసన సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మహనీయుల సందేశాన్ని అనుసరించి వారి కోరికలతో మేదలుకుంటే కొంత మేరకైనా వారి దీవెనలు మనకు ఉంటాయన్నారు. మహా పురుషుల బాటలో నడిచినట్లైతే తమ జీవన విధానంలో మార్పులు వస్తాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తుందని తెలుపుతూ... ప్రజల సహకారంతో తాండాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువత చెడు అలవాట్లకు గురికాకుండా కుటుంబంలో ఆర్థికంగా ఎదిగేందుకు తమ పాత్ర ఉండాలని సూచించారు. జిల్లాలో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది యువతకు యు-ువతకు ఉపాధి అవకాశ కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బంజారా కుటుంబాల్లో వెలుగు నింపిన సంత్ సేవాలాల్ చిరస్మరణీయులని కొనియాడారు. కుల మత, రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు గ్రామాలు, తండాల అభివృద్ధికి సహకారం అందించాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, చదువుని ఆయుధంగా మార్చుకొని సమాజంలో అన్ని రంగాల్లో బంజారా యువత రాణించాలని సూచించారు. మహనీయులను మార్గదర్శకంగా ఎంచుకొని జాతి సమూహంలో మంచిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యా విధానంలో ఎన్నో మార్పులు తీసుకొని వస్తూ కార్పొరేట్ విద్యను అందిస్తుందని, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. జయంతి ఉత్సవాల్లో ఆర్డీవో విజయ్ కుమారి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజీ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, సద్గురు సేవాలాల్ మహారాజ్ సంఘం కమిటీ సభ్యులు కిషన్ నాయక్, పాండు నాయక్, పరుశు రాం నాయక్, రెడ్యా నాయక్, రాఘవ నాయక్ , రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**పరిగి, ఫిబ్రవరి 19: (ప్రజా జ్యోతి)** పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండలం, పట్ట పహాడ్ గ్రామంలో సోమవారం మరాఠా సామ్రాజ్య యోధుడు భారతమాత వీరపుత్రుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహంను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల్ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, బృంగిహరికృష్ణ, మాలేల కృష్ణయ్య, పీరంపల్లి రాజు, సారా శ్రీనివాస్, రాజయ్య, బోయిని గోపాల్, బేతి చినరాజు, కొండ నారాయణ, ఎస్ గోపాల్, అవుసుల సతీష్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, బోయిని శ్రీనివాసులు, బంకిటివీరారెడ్డి, మరియు గ్రామ ప్రజలు యువకులు నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పోరేషన్ ఆద్వర్యములో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ



**పరిగి, ఫిబ్రవరి 19: (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పరిగి పురపాలక సంఘం పరిధిలోని ఎస్.సి మహిళలు 18 సంవత్సరముల వయసు నుండి 40 సంవత్సరముల లోపు వయసు గల మహిళలు కనీస విద్యా అర్హత 5వ తరగతి చదివి ఉన్నవారికి ఎస్.సి కార్పోరేషన్ వారి ఆద్వర్యములో యం.పి.డి.ఓ కార్యాలయము పరిగిలో ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వబడును అని పరిగి పురపాలక కమీషనర్ వెంకటయ్య సోమవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు అందరు మునిసిపల్ మెప్మా విభాగములో రెండు రోజులలో దరఖాస్తు చేసుకొనగలరని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి 1) ఆదార్ జిరాక్స్ కాపి 2) రేషన్ కార్డు జిరాక్స్ కాపి 3) పాస్ పోర్టు సైజ్ ఫోటోలు 4 4) కుల ఆదాయము సర్టిఫికేట్ జిరాక్స్ 5) బోనోఫైడ్ జిరాక్స్ కాపి జతపరచాలని వెల్లడించారు.

## కొడంగల్‌లో ఘనంగా చత్రపతి శివాజీ 394 వ జయంతి వేడుకలు

### – హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ శోబయాత్ర



**కొడంగల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని రకరకాల పువ్వులతో అలంకరించి శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి శోభాయాత్ర శివాజీ చౌక్ , బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా నుండి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు కొనసాగించా రూ. అనంతరం హిందూ వాహిని నాయకుడు సూరారం రాకేష్ చత్రపతి శివాజీ మహారాజ్ గురించి మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బహుజనుల స్ఫూర్తి దాత జాతి గర్వించదగ్గ నేత భారతదేశం గర్వించదగినమహత్తర పోరాటయోధుడు ఇటువంటి మహత్తర పోరాట యోధుడు ఒక వీరుడు మొఘలు సామ్రాజ్యాన్ని గడగడలాడించి రాజ్ గాడ్ కోటను నిర్మించి బాహుజన చక్రవర్తి అయినటువంటి గొప్ప స్ఫూర్తి ప్రదాత భారతీయులు గర్వించదగ్గ స్ఫూర్తి ప్రదాత, భారత వీరత్వానికి ప్రతిక భారతజాతి గర్వించదగ్గ మహా పోరాటయోధుడు మరాఠా సామ్రాజ్య చక్రవర్తి మొగలు సామ్రాజ్యం పతనానికి నాంది పలికిన పౌరుష వంతుడు మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించి భారతదేశంలో మొఘలు సామ్రాజ్యాన్ని కి చమర గీతం పాడిన పౌరుషానికి ప్రతీక యువతరానికి స్ఫూర్తి ప్రదాత చత్రపతి వీర శివాజీ భారతీయులు గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి అని మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన చత్రపతి శివాజీ అని కొనియాడారు. మహారాష్ట్ర పరిపాలన మొట్టమొదటి జాయ ప్రభుత్వాన్ని నెలకొల్పిన పరిపాలనా దక్షుడు అష్ట సూత్రాలను ప్రకటించిన 17 ఏళ్ల వయసులో మొట్టమొదటిసారి యుద్ధంచేసి బీజాపూర్ సామ్రాజ్యాన్ని సొంతం చేసుకున్న సహస వీరుడు భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి వీర శివాజీ అని, మను వాదాన్ని దిక్కరించిన శివాజీ మనువాద నిబంధనలను కఠినంగా అమలు లో ఉన్న ఆ కాలంలో రాజ్యాధికారాన్ని చేపట్టి తన సామ్రాజ్య చక్రవర్తి సర్వ మత సహనం తో ఉన్న చక్రవర్తి అంటరాని కులాలకు ఆయుధం లిచ్చి సైనికులుగా తీర్చిదిద్దాడ నీ సమయస్ఫూర్తి పాలనాదక్షుడు సామాజిక రంగంలో మహోన్నతమైన గెరిల్లా పోరాట యోధుడు స్వతంత్ర రాజ్య స్థాపకుడు రైతుల పక్షపాతి రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టిన గూడచారి వ్యవస్థను ఏర్పాటు చేసుకొని స్థానిక వ్యాపార అభివృద్ధి చేసి సమ సమాజ నిర్మాణం కోసం బాటలు వేసిన భారతీయ ముద్దుబిడ్డ దళిత వర్గాలకు స్ఫూర్తిప్రదాత చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర యాదవ్, సుర్తి మోహన్, ఓం ప్రకాష్ లోంటే, బీమా శంకర్, కాటేగర్ వెంకట్, కోట్రికా లక్ష్మీనారాయణ గుప్తా , కటకం గౌరీ శంకర్ గుప్తా , జగదీష్ కుమార్ డాగా , పొట్ట శ్రీనివాస్ గౌడ్ , మురహరి వాసిష్ట , రవీందర్ నాయక్, అరుణ్, భాను ప్రకాష్ లోంటే, గంటి సర్వేశ్ , తదితరులతోపాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు కార్యకర్తలు పుర ప్రముఖులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజాపూర్ ఫిబ్రవరి 19 (ప్రశజాజ్యోతి):** రాజాపూర్ మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో మచ్చేందర్ ను సోమవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్, నాయకులు పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, నసీర్ బేగ్, శ్రీధర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వనపర్తి రమణ, విక్రమ్ రెడ్డి, బుగ్గయ్య, మిల్క్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత చత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడవాలి

### – పీసీసీ సభ్యులు సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** మూసాపేట్ జనతనగర్ లోని శివాజి చౌక్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా సోమవారం భజరంగ్ దళ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి అన్నదాన కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. హిందూ సమాజం కోసం



పోరాడిన గొప్ప వ్యక్తి శివాజీ మహారాజ్ అన్నారు. మొగల్ సామ్రాజ్య పతనం చేపట్టి మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరింప చేసిన వీరుడు. యువతరం గుండెల్లో ఎప్పటికి పౌరుషాన్ని రగిలించిన దిక్సూచి ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ స్థానిక నిర్వాహకులు రాము, సాయి గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

– వద్దేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శివాజీ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరని ఆయన అన్నారు. శివాజి పేరు వింటే హిందూ మతం పులకించిపోతుందని, మొఘలుల దాడుల నుంచి హిందూమతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠా యోధుడికే దక్కుతుందని అన్నారు. మహారాజ్ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# జనహృదయనేత మాధవరం కృష్ణారావు జన్మదిన శుభాకాంక్షలు

– కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా, కూకట్ పల్లి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతూ ప్రజా సేవలో తనదైన ముద్రవేస్తూ ముందుకు సాగుతున్న జనహృదయనేత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 57వ జన్మదినం సందర్భంగా సోమవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తనదైన శైలిలో శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ కార్యాలయం వద్ద కార్యకర్తల, పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకొని పలు ప్రజా కార్యక్రమాలు ఫతేనగర్ డివిజన్ పరిధిలో కార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కుట్టు శిక్షణ పొందిన 261 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లు అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కృష్ణారావు ఈ కార్యక్రమం చేపట్టినట్టు కార్పొరేటర్ తెలిపారు. అనంతరం మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాస్పిటల్స్ చైర్మన్ డా. భద్రారెడ్డి హాజరై హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. తదనంతరం విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి )** కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో చక్రవర్తి శివాజీ జయంతి ఉత్సవాలను సంజీవ గాంధీ నగర్ లో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ రత్నం జిల్లా ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు కొమ్ము వెంకటేష్ గణేష్ స్థానిక నాయకులు అంజి సాయిలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# వంద శాతం ఇంటి పన్ను వసూలు చెయ్యండి

ముని్సపల్ కమిషనర్ జి రాజేందర్ కుమార్




**కీసర. ఫిబ్రవరి.19(ప్రజా జ్యోతి)** నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు,ట్రేడ్ లైసెన్స్ వంద శాతం వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు,లైసెన్స్ ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు. ఇందులో భాగంగా 2023- 24 ఆర్థిక సంవత్సరము ఇంటి పన్ను బకాయి ఉన్నవారికి రెడ్ నోటీస్ జారీ చేయాలని బిల్ కలెక్టర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కుషాయిగూడ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉప్పల్ కుషాయిగూడ ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19:** కుషాయిగూడ ఉన్నత పాఠశాలలో 1997 - 1998లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కాటమయ్య ఫంక్షన్ హాల్ లో సిల్వర్ జూబ్లీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారంతా ఫంక్షన్ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. అలనాటి అల్లరి చేష్టలు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి గురువులు రమేష్ రెడ్డిని ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య బంధం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో పాండు ముదిరాజ్, రాము గౌడ్, సంతోష్ ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీధర్ ముదిరాజ్, రాజు, శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీకాంత్, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, శ్రావణ్, పాపిరెడ్డి, విజయ, పద్మ, అరవింద, కవిత, సుశీల, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు చాలా సంతోషంగా తిరిగి వెళ్లారు.

# స్థానిక విక్రేతల ప్రయాణాన్ని వేడుక చేస్తున్న ఫ్లిప్ కార్ట్

**వరంగల్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ వాతావరణంలో ఫ్లిప్కార్ట్ ఒక మార్గదర్శక శక్తిగా నిలిచిందని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఉత్పత్తుల యొక్క గొప్పతనాన్ని జాతీయ మార్కెట్స్ కు తీసుకురావటం ద్వారా భారత దేశంలోని శక్తివంతమైన దక్షిణ ప్రాంతానికి చురుకుగా సహకరిస్తుందన్నారు. ఈ ప్రాంతం యొక్క విభిన్న సంస్కృతి, విలక్షణమైన ఉత్పత్తులపై లోతైన అవగాహనను ప్రదర్శిస్తూ, ఫ్లిప్కార్ట్ ఎక్కువ మంది ఇష్టపడే ఆన్లైన్ షాపింగ్ ప్లాట్ఫారమ్గా తమ స్థానాన్ని పటిష్టం చేసుకోవడమే కాకుండా స్థానిక అమ్మకందారులను బలోపేతం చేయడంలో, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరచడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. కర్నాటక, కేరళ, తెలంగాణ వంటి విభిన్న రాష్ట్రాల నుండి వచ్చిన ఈ ఔత్సాహిక వ్యక్తులు కర్నాటకకు చెందిన రాజు లూనావత్, కేరళకు చెందిన వివేక్ గార్గ్, చిత్ర వ్యాస్ లు తమ ప్రత్యేకమైన వ్యాపార సాధనల ద్వారా తమ ఆశయాలను సాధించుకునే మార్గాన్ని రూపొందించారని తెలిపారు.

# ఎస్పీఏ ఇటలీతో డీవీపీ వాక్యూమ్ టెక్నాలజీ భాగస్వామ్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటైన ఎల్గీ డీవీపీ వాక్యూమ్ టెక్నాలజీ ఎస్.పీ.ఏ ఇటలీతో తన భాగస్వామ్యాన్ని ప్రకటించినట్లు డీవీపీ వాక్యూమ్ టెక్నాలజీ సీఈఓ, ఎస్.పీ.ఏ రాబర్టో జూచిని సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత దేశంలో డీవీపీ యొక్క యాజమాన్య వాక్యూమ్ ఉత్పత్తులను తయారు చేయడం, సమీకరించడం, పరీక్షించడం, విక్రయించడం ఉంటాయని తెలిపారు. ఎల్గీ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జైరామ్ వరదరాజ్ మాట్లాడుతూ ఎల్గీ యొక్క అత్యాధునిక ప్రపంచ తయారీ సౌకర్యాలు, మూడు ఖండాలలో విస్తరించి, కార్బన్ న్యూట్రాలిటీ, నీటి సంరక్షణ, వృత్తాకార వ్యర్థాల నిర్వహణకు కట్టుబడి ఉన్నాయన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో జుట్టు రాలడంపై పరిష్కారం

– ఐఐఎమ్ రాంచీ పూర్వ విద్యార్థి రఘువీర్ సురూప




**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** క్యాన్సర్ చికిత్స కీమోథెరపీతో జుట్టు రాలడం సమస్య పట్ల తాము పరిష్కారం చూపుతామని ఐఐఎమ్ రాంచీ పూర్వ విద్యార్థి రఘువీర్ సురూప అన్నారు. దీనిని స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సొల్యూషన్స్ ద్వారా తగ్గించవచ్చని అన్నారు. ఆయన స్థాపించిన స్టెమ్టెక్ మెడికల్ డివైజెస్, క్యాన్సర్ సంరక్షణ కోసం దేశ ప్రారంభ స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్ను అభివృద్ధి చేయడాన్ని సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ గత 4 ఏళ్ళుగా తాము షార్క్ ట్యాంక్ అవకాశం ఎవా స్కాల్ప్ కూలింగ్ పరికరాన్ని నిశితంగా రూపొందించి అభివృద్ధి చేశామన్నారు. స్టెమ్టెక్ ప్రధాన పరికరం, ఆంకాలజిస్ట్లచే సిఫార్సు చేయబడిన ఎవా స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్ కీమోథెరపీ క్యాన్సర్ రోగుల్లో జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ వినూత్న వ్యవస్థ 5 రాష్ట్రాల్లోని 12 హాస్పిటళ్లలో అమలు చేయబడి గత సం.లో 1000 సెషన్లను నిర్వహించిందన్నారు. ఈ మెడికల్ ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూరియల్ స్పిరిట్ ను 'షార్క్ ట్యాంక్ ఇండియా-3' సోనీ లైవ్లో వీక్షించ వచ్చన్నారు.

# గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి..!

– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా



**నందిగామ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం స్కాన్ ఎనర్జీ పరిశ్రమలో ప్రమాదానికి గురైన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని షాద్నగర్ శివరాం నాయక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు కోలుకునే వరకు పూర్తి బాధ్యత కంపెనీ యాజమాన్యం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరిశ్రమలో సేఫ్టీ పరికరాలు లేకుండా కార్మికులను పనిలో పెట్టుకుని కంపెనీ యాజమాన్యం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని వారు అన్నారు. ఇలాంటి సంఘటనలు షాద్నగర్లో ఎన్నో జరుగుతున్న కంపెనీలో యాజమాన్యాలు అటు జిల్లా లేబర్ అధికారులు చూసి చూడకుండా వ్యవహరిస్తున్నారు. కార్మిక చట్టాలు అమలు కోసం జిల్లా లేబర్ యంత్రాంగం మేలుకొని సంబంధిత పరిశ్రమలో సేఫ్టీ పరికరాలు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం మరియు సమాన పనికి సమానం వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెరుగైన చికిత్స కోసం కంపెనీ యాజమాన్యం హైదరాబాద్కు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

# ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

– రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉక్కుల అశోక్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డా. అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సూచనల మేరకు ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు బాధ్యతగా పనిచేయాలని అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లోనీ ఆర్ఎంపి పిఎంపి వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా,పీటర్, మంచాల మండల అధ్యక్షుడు డా. జాంగీర్, యాచారం మండల అధ్యక్షులు డా. మంద మహేందర్ ప్రధాన కార్యదర్శి డా. సామ నిరంజన్, తుర్క యాంజల్ అధ్యక్షుడు డా,సి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

– ఎంపీపీ కొప్పు సుకన్య భాష

– ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



**యాచారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూనే ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలకు మంచినీరు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ఎప్పటికప్పుడు మంచినీరు సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తూనే పారిశుద్ధ్య సిబ్బందిచే పనులు నిర్వహించేలా చర్యలు చేపట్టడంతో పాటు ఇతర పనులపై దృష్టి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నెగ్గిన అవిశ్వాస తీర్మానం

– సంవత్సర కాలంగా మేయర్ కావ్య పై కార్పొరేటర్ల అసంతృప్తి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జవహర్ నగర్ ) ప్రజా జ్యోతి ప్రతినిధిని ఫిబ్రవరి 19 :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య పై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఉత్కంఠభరితమై ఎట్టకేలకు నెగ్గినది. 27 మంది కార్పొరేటర్లలో 20 మంది కార్పొరేటర్లు హాజరై అవిశ్వాస తీర్మానానికి ముక్తకంఠంతో ఏకగ్రీవం తెలిపినారని ప్రిసీడింగ్ ఆఫీసర్ తెలిపినారు. సమావేశ వివరాలన్నీ జిల్లా కలెక్టర్ కి అందచేస్తానని, మేయర్ ను ఎన్నుకునే కార్యక్రమ వివరాలు కలెక్టర్ మీడియాకు తెలుపుతారని అన్నారు. ఈ సందర్భంగా అవిశ్వాసంపై డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తను వివరణ కోరగా మేయర్ కావ్య పై అసంతృప్తితోనే కార్పొరేటర్లు గత సంవత్సరమే అవిశ్వాస తీర్మానం ఇచ్చారని, సంవత్సర కాలంలో మేయర్ కావ్య కార్పొరేటర్ల అసంతృప్తి తొలగించలేదని పైగా అహంకారంతో మమ్మల్ని ఎవరు ఏం చేయలేరని అహంభావంతో మెలిగారని డబ్బులు ఇచ్చి కార్పొరేటర్ లను కొనుక్కునే స్థోమత ఉందని విర్రవీగారని అన్నారు. ఈరోజు హుందాగా వ్యవహరిస్తారని అనుకుంటే పక్క రాష్ట్రమైన కర్ణాటక నుండి 100 మంది అనుచరులతో మా కార్పొరేటర్ల పైన దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. మేయర్ పదవి పోగానే మీడియా ముందుకు వచ్చి అన్ని అబద్ధాలు చెప్తున్నారని కార్పొరేటర్ల పైన ఉన్న పోలీస్ కేసుల గురించి మాట్లాడుతున్నారని అదే కార్పొరేటర్ ఇంటికెళ్లి నాకు మద్దతు తెలుపమని అన్నప్పుడు తెలియదా అని ఎద్దేవా చేశారు. కార్పొరేటర్ శాంతి కోటేష్ గౌడ్ మేయర్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

# ఘనంగా చెన్నయ్య జన్మదిన వేడుకలు

**నందిగామ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)** నందిగామ మండలంలోని పిట్టలగూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గంగిచెట్టి చెన్నయ్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా% గ్రామానికి చేసిన సేవలు గుర్తుంచి నా జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అని అన్నారు. అనంతరం మిత్రులు, గ్రామస్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**కొత్తూరు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే మరాఠా రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ గొప్ప యోధుడు. అలాంటి యోధుడి జన్మధినాన్ని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ దేవాలయం లో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి 394 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చత్రపతి శివాజీ పేరు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొప్ప పేరు అన్నారు. ఈ పేరు వింటేనే భారతావని పులకించి పోతుందన్నారు. మొగలులకు ముచ్చెముటలు పట్టించిన యుద్ధ విద్యలో ఆరు తెరిన ధీరుడు అన్యమతస్తులను గౌరవిస్తూ హిందూ మత ధర్మ పరిరక్షణకు పాటుబడి అందరితో చత్రపతిగా పిలువబడుతున్న ఘనత ఆ మరాఠ యోధుడికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ చారి, నరేష్ చారి, మురళి, రాంజీ,రాజు గౌడ్, రాఘవేందర్, హర్షవర్ధన్, సందీప్, రఘు, కృష్ణ, శేఖర్, నీలకంఠం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నందిగామలో నూతన గృహ ప్రవేశం..!

– విద్యాకమిటీ చైర్మన్ జాంగరి రాములు

**నందిగామ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రంలో సోమవారం సురేష్ దంపతులు నూతన గృహ ప్రవేశంతో పాటు సత్యనారాయణ వ్రతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్ జాంగరి రాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# వీరత్వానికి ప్రతీక సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్

- చత్రపతి శివాజీ పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి
- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- చేవెళ్లలో శివాజీ జయంతి వేడుకలు, ఘనంగా శోభాయాత్ర





**చేవెళ్ల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** చత్రపతి శివాజీ మహారాజ్ పోరాట స్పూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షులు త్రినేత్ర ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం హాజరయ్యారు. ముందుగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. కాషాయం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ... చత్రపతి శివాజీ మహారాజ్ ఒక కులానికో మతానికో చెందిన వ్యక్తి కాదని హిందూ దేశం కోసం ఔరంగజేబును దక్షిణ భారతదేశ వైపు రాకుండా చీల్చి చెండాడిన వ్యక్తి శివాజీ అని, అలాంటి ధైర్యవంతుడు పుట్టిన దేశంలో మనం జీవిస్తున్నామంటే మన అదృష్టమే అని అన్నారు. ముస్లిం రాజా పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మతమార్పిడి సాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ విస్తరణ పై చత్రపతి శివాజీ చూపిన చొరవతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందని తెలిపారు. తన తల్లి జిజియా బాయ్ స్పూర్తితో హిందువుల ఐక్యత విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లిం రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీ మహారాజ్ దేనని అన్నారు. ఆయన 16 ఏళ్ల వయసులోనే రాజ్యాధికారం చేపట్టి ఎలా అయితే చత్రపతిగా మారాడో అలాంటి గొప్ప శివాజీ చరిత్రను ప్రతి ఒక్క యువకుడు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో భాగంగా భాజపా యువ నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి,మల్గారి డా. వైభవ్ రెడ్డి లు మాట్లాడుతూ... ధర్మం కోసం దేశ భక్తిశ్రద్ధలతో హిందూ ధర్మ స్థాపనకు ధైర్య సాహసాలు ప్రదర్శించి సాధించిన గొప్ప పాలన దక్షుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. కుల మతాలు స్వార్థము లేకుండా హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని తెలిపారు. దేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీరుడు యోధుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. స్త్రీలను గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన మహానుభావుడని గుర్తు చేశారు. నాడు జిజియా బాయ్ శివాజీ మహారాజ్ ని వీరునిగా తీర్చిదిద్దినట్లుగా నేటి తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యసహసాలు బోధించాలని కోరారు. యువకులు చెడువేసనలకు బానిసలు కాకుండా చత్రపతి శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని దేశ ధర్మ రక్షణకు పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ , వివిధ ఇందు క్షేత్రాల యువకులు భారీ ఎత్తున పట్టణంలోని ప్రధాన రహదారులలో జయ నినాదాలతో శివాజీ మహారాజ్ వీరత్వాన్ని చాటుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. యువకులు జెండాలు, చేతబట్టి కర్ర సాములు చేస్తూ నృత్యాలు చేశారు. తదనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ, వివిధ ఇందు క్షేత్రాల యువకులు, వివిధ సంఘాల నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

- చింతపట్ల జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



**యాచారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు మరింతగా అందజేస్తామని కాసం కీర్తి సురేష్ దంపతులు పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతపట్ల జడ్పీ హైస్కూల్లో చింతపట్ల కు చెందిన సురేష్ దంపతుల కుమారులు బాసరలో ఇటీవల అక్షరాభ్యాసం పూర్తయిన సందర్భంగా వారు ఆ గ్రామ జెడ్పీ హైస్కూల్లో సోమవారం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. సురేష్ మాట్లాడుతూ పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యాల దిశగా ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ప్రతి ఏటా పాఠశాల అభివృద్ధి కోసం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తామని ఈ విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో జిపిఏ 9.0 సాధించిన వారికి రూ. 5 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని దాతల సహకారానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అనుపమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్య జ్యోతి, స్వప్న, జబీన్, ఎండి. సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపెట్ డివిజన్ లోని జనతానగర్ లో సోమవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దీన బందు కాలనీ లలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి అన్నప్రసాద కార్యక్రమం పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు.



# పుట్టినరోజు ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే తొలగించిన జిహెచ్ఎంసి అధికారులు

- టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ పార్టీని కించపరిచిన దాఖలాలు లేవు
- టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అవమాన పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బాబురావు





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బాబురావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కాలనీలలో సెంటర్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామన్నారు. కానీ జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని కనీసం పుట్టినరోజుకోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అదేరోజు రాత్రికి రాత్రి ఫ్లెక్సీలని తొలగించి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అవమానాలకు గురి చేస్తున్నారని స్థానిక నాయకులు మండిపడ్డారు. 10 సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్క పార్టీకి హాని చేయకుండా ఎవరు ఎలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఆటంకం జరగకుండా చూసిన నాయకుడు కేసీఆర్ అయితే కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాత్రమే ఫ్లెక్సీలను వేసుకోవాలని జిహెచ్ఎంసి గోడలకు సైతం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన అధికారులు మాత్రం నోరు మెదపరని ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే తొలగించే కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని మాజీ కార్పొరేటర్ బాబురావు కోఆర్డినేటర్ సతీష్ అరోరా అన్నారు. జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశామని ఇది కేవలం హెచ్చరిస్తున్నామని ఇలాంటి తప్పులు మరలా జరుగుతే కచ్చితంగా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని స్థానిక నాయకులు అన్నారు.

# సీతక్కని విమర్శించే స్థాయి, అర్హత ఎవరికి లేవు

- గత ఇరవై యేండ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ లేని నాయకురాలు సీతక్క
- సీతక్క పై కావాలని కొందరు ప్రతి పక్ష నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు
- అసత్య ఆరోపణలు చేయడం కాదు దమ్ముంటే ఆధారాలతో రండి చర్చకు మేము సిద్ధం
- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** సీతక్క మీద అసత్య ప్రచారాలు, అసత్య ఆరోపణలు చేస్తున్న వారందరూ దమ్ముంటే ఆధారాలు చూపించాలని, కావాలని సీతక్క పేరును దెబ్బ తీయడానికి కొందరు ప్రతి పక్ష నేతల కుట్ర ఇది అని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా సేవ కోసం పరితపించే నాయకురాలు సీతక్క గత ఇరవై యేండ్ల రాజకీయ జీవిత చరిత్రలో ఏనాడూ అవినీతి మచ్చ అనేది లేదని, కావాలని కొందరు దుండగులు, ప్రతి పక్ష పార్టీ నేతలు సీతక్క పై అసత్య ప్రచారాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూ లారీలు పట్టుబడ్డాయని అభియోగాలు చేస్తున్న ప్రతి పక్ష నేతలు రుజువులు ఉంటే ముందుకు రావాలని అంటున్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా సీతక్క మీద పీఏ సుజిత్ రెడ్డి మీద ఆరోపణలు చేయడం దుర్మార్గం అని అన్నారు. సీతక్క గత ఇరవై యేండ్ల నుండి ఎటువంటి అవినీతి మచ్చ లేని, ఆదివాసీ అడవి బిడ్డ అని, అలాంటి గిరిజన బిడ్డ మీద కావాలని ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తాం అని, ఇప్పటికీ అయిన నిజాలు తెలుసుకుని మాట్లాడాలి కానీ నోటికి ఎంత వస్తె అంత మాట్లాడకూడదు అని అన్నారు.

# కార్మిక కర్షక సంక్షేమం పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి కుమార్

**మునిపల్లి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** కార్మిక కర్షక సంక్షేమం పట్టించుకోకుండా హక్కులను కాలరాస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి డి కుమార్ విమర్శించారు. ప్రజా జ్యోతితో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను ఆదుకోవాలని అన్నారు. వంద రోజులకు ఉన్న జాబు కార్డులను 200 రోజులకు పెంచాలని కనీస కూలి 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పేర్కొన్న పనిముట్లు స్కిట్లు , మంచినీరు, గడ్డపారలు, తట్టలు టెంటు ఆరోగ్య సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలను అకౌంట్లో జమ చేస్తానని చెప్పారని నిత్యం అవసర ధరలను తగ్గిస్తామని రైతులను ధనవంతులను చేస్తామని చెప్పి ఆచరణలో విఫలమయ్యారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వము నల్ల చట్టాలను తెచ్చి రైతులను మోసం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాలని నిర్వీర్యం చేసి కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఉపాధి హామీ నిధులు పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజా వ్యతిరేక దారులను తిప్పి కొట్టాలని కార్మిక కర్షక రైతు సంఘాలకు పిలుపునిచ్చారు.

## కెపిహెచ్‌బీ కాలనీలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం జన్మదిన వేడుకలు

– 80 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

– పంపిణీ చేసిన నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె పి హెచ్ బీ కాలనీ ధనలక్ష్మి సెంటర్ మైదానంలో సోమవారం నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాస్ లీడర్ మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి అతిథులుగా నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా మరియు స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు విచ్చేసి శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. పిమ్మట కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్యే కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు మహిళలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరంతరం ప్రజల అభివృద్ధి కొరకు పాటు పడుతూ ప్రజల నాడి తెలిసిన నాయకుడై పనిచేస్తూ వారి అవసరాలను ఎరిగి అందుకు అనుగుణంగా సౌకర్యాలను కల్పిస్తు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడుగా ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఆ భగవంతుడు ఆయన్ని చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నామన్నారు. గత మూడు నెలలుగా ఖార్డు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా శిక్షణను పొందిన పేద మధ్య తరగతి మహిళలకు ఆయన తన సొంత ఖర్చుతో కుట్టు మిషన్లను అందించి ధాతృత్వాన్ని చాటుకున్నారని, మహిళలకు పెద్దపీట వేయడం హర్షణీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, ప్రదాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అనిత శ్రీపాల్, వార్డ్ మెంబర్ పవన్ కుమార్, పాతురు గోపి, నాగేశ్వరరావు, లక్ష్మణ్, రంగమోహన్, శ్రీనివాస్ రెడ్డి, జాన్, రవెల్, దినేష్, జస్వంత్, సుభాష్ గౌడ్, సురేష్ గౌడ్, జిల్లా గోపాల్, రమణ, అశోక్, ఈ.అశోక్, ఉమాకాంత్, జయరాజ్, యాదిల్, ఖాదర్, ఫయాజ్, బందప్ప, భాస్కర్ రావు, సుశీల్, జిమ్ గోపాల్, రమేష్, లక్ష్మీ రాజ్యం, ధనలక్ష్మి, లక్ష్మి, అన్నపూర్ణ, ఎస్తేర్, శారద ఆర్పిలు అరుణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా దళిత ఉద్యమ

## పితామహుడు భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 84వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ భవన్ నందు ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు అధిముల రాము నేతృత్వంలో సంఘం సభ్యులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాము మాట్లాడుతూ మహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, అది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యాప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం మన మాదరి వేంకట భాగ్యరెడ్డి వర్మ అని గుర్తు చేశారు. అంతేకాక 1906లో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాదులోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించి, హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910వ సంవత్సరంలో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటుచేశాడని, అప్పటి నుండి జగన్మిత్ర మండలి యొక్క కార్యకలాపాలు మన్యసంఘం ద్వారా కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్, గౌరవ అధ్యక్షుడు సుంకె రామన్, కార్యనిర్వాహ అధ్యక్షురాలు దీప్తి, కన్వీనర్ మేడి అశోక్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, మాజీ కార్యదర్శి మోతె బాలరాజు, చింత నర్సింగ్ రావు, రవి కాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాల ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** క్రీడాకారులు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూనే యువత సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర నేపథ్యంలో ఈనెల 22 నుంచి 26 వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను సోమవారం విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరమోని అశోక్ ఇతరులు ఆవిష్కరించారు. అశోక్ మాట్లాడుతూ క్రీడల వల్ల యువతలో సేవా భావం, సోదర భావం పెంపొందుతాయని క్రికెట్ పోటీల్లో ప్రతి క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. మొదటి బహుమతి రూ. 20 వేలు, రెండవ బహుమతి రూ. 15 వేలు, మూడవ బహుమతి 10 వేలు, నాలుగవ బహుమతి రూ. 5 వేలు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ కు రూ..2,222 లు విజేతలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాష, దాసరమని రమేష్, నాయకులు సాతిరి ఎల్లేష్, మార సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ నవక్రాంతి ఎంపి అభ్యర్థిగా సయ్యద్ హష్మీ



**కుత్బుల్లాపూర్ 19 ఫిబ్రవరి ప్రజా జ్యోతి** సుదీర్ఘ కాలంగా ప్రజా సేవే పరమావదిగా పనిచేస్తున్న సయ్యద్ రఫిక్ హష్మి ని నేషనల్ నవక్రాంతి పార్టీ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా హష్మీ ని నేషనల్ నవక్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు ప్రకటించారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సయ్యద్ హష్మీ కి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస రావు సూచించారు. ఈ సందర్భంగా హష్మీ మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేస్తానని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు దిశగా పనిచేస్తానని అన్నాడు.

## ఘనంగా హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి )** బాలయ్య నగర్ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను మహాదేవపురం చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన భారీ చత్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ బిజెపి సీనియర్ నాయకులుగంగారం, సిఐ క్రాంతి కుమార్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులుకోలన్ హనుమంత్ రెడ్డి, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కొలుకుల జగన్ కార్పొరేటర్ శేషగిరిరావు , బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజు, ఎక్స్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,ముఖ్య అతిథులుగా వచ్చారు , బిజెపి నాయకులు గంగారం మాట్లాడుతూ మన హిందుత్వానికి పెట్టిన పేరు చత్రపతి అలాంటి చత్రపతి మహారాజ్ విగ్రహాన్ని మన మహదేవపురంలో పెట్టుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ నాయకులు బస్తీ వాసులు మహదేవపురం కాలనీవాసులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ రాము. వెంకటేష్. శ్యాంసుందర్. చిన్న. గంగయ్య పంతులు. ప్రేమ్. బాలయ్య నగర్ వాసులు జర్నలిస్టు జల్ల శివ.

## చత్రపతి శివాజీ గొప్ప మరాఠా యోధుడు

– యెన్కెపల్లిలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**మొయినాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** యావత్ భారత దేశ వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ గొప్ప మరాఠా యోధుడని పలువురు కొనియాడారు. యెన్కెపల్లిలో గ్రామస్థుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు చత్రపతి శివాజీ అని అన్నారు. చత్రపతి శివాజీ జయంతి సందర్బంగా ఆయన దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. ఛత్రపతి శివాజీ మొఘలులపై అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. పాలనా దక్షుడు గానే కాకుండా సర్వ మత సౌభ్రాతృత్వానికి ఎంతో పాటుపడ్డారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము. ముదిగొండ ప్రభాకర్ యాదవ్. ప్రవీణ్ రెడ్డి. సురేష్ యాదవ్.రవి ముదిరాజ్. బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహేష్ రజాక్. ఈదులకంటి సాయి ముదిరాజ్. గజ్జల గణేష్. చేవెళ్ల సునీల్. మల్లేష్ రజాక్. తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి చేతుల మీదుగా

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన వరల్డ్ విజన్ సంస్థ



**ఎల్ బి నగర్ నియోజకవర్గం ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19:** రాబోయే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో వరల్డ్ విజన్ సంస్థ సభ్యులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ విజన్ సంస్థ సభ్యులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వీరు వెనుకబడిన ప్రాంతాలు గుర్తించి అక్కడ చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం నిజంగా అభినందనీయం అని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఇట్టి స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చదువుల విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయి అని తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదవాలని సూచించారు. వచ్చే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వరల్డ్ విజన్ సభ్యులు కృష్ణ,విజయ్ కుమార్,పలువురు కాలనీవాసులు మాల్లోజు రవి,ప్రకాష్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తి అదృశ్యం: అన్న ఆచూకీ కోసం

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తమ్ముడు



**చేవెళ్ల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** ఇంట్లో బయటికి వెళ్లి వస్తానని వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా చేవెళ్ల పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర, సంగిలి జిల్లా, జాత్ మండలం, నగ్గికుర్తు గ్రామం చెందిన సునీల్ సావంత్ తండ్రి నాందేవ్ సావంత్ వయసు 35 సంవత్సరాలు, భార్య ప్రియాంకతో కలిసి చేవెళ్ల మండల కేంద్రంలో వ్యాపారం చేసుకుంటూ నివాస ఉ ంటున్నాడు. ఇతని అన్న చంద్రకాంత్ సావంత్ తండ్రి నాందేవ్ వయసు37 సంవత్సరాలు, ఫిబ్రవరి 17న సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ మండలం నుంచి చేవెళ్లలోని షాప్ లో ఉన్న తమ్ముడు సునిల్ సావంత్ వద్దకు వచ్చాడు. అనంతరం రూమ్ కు వెళ్లి సునీల్ సావంత్ భార్య ప్రియాంకతో మాట్లాడి బయటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన తన అన్న ఇప్పటివరకు రాలేదని వివిధ ప్రాంతాల్లో వారి ఆచూకీ కోసం వెతికినామని వారి ఆచూకీ లభించలేదని సోమవారం సునీల్ సావంత్ చేవెళ్ళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## శంషాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన నటుడు సోనూ సూద్



**శంషాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** తెలుగురాష్ట్రాల్లో ఎలాంటి ఆర్థిక సాయం చేయడానికైనా రెడీగాఉ ంటానన్నారు బాలీవుడ్ నటుడు సోనూ సూద్. శంషాబాద్ మున్సి పాలిటీ పరిధి లోని సిద్ధాంతి గ్రామంలో సామాజికవేత్త సిద్దారెడ్డి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా 70 లక్షల తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలను నిర్మించాడు ఈ ప్రభుత్వ పాఠ శాల భవనాన్ని ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి సోనూసూద్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ,ఏపీ రెండు రాష్ట్రాల్లో ఎక్కడైనా సరే ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు ఏదైనా సహాయం కోరితే తాను తప్పకుండా చేస్తానన్నారు. పంజాబ్ కు చెందిన వ్యక్తి నయినా బాలీవుడ్ సినిమాలు చేయకున్నా తెలుగులో సినిమాలు చేశానని చెప్పారు సోనూ సూద్. తన భార్య తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్త న్నారు. తనకు తెలుగు రాష్ట్రాలతో ప్రత్యేక అనుభందం ఉంద న్నారు ఈ రోజు శంషాబాద్ పరిధి లోని సిద్ధాంతి గ్రామంలో ఇంతగొప్ప కార్యక్రమంలో పాల్గొనడంఎంతోసంతోషం గా ఉందన్నారు. ఇంత సంతోషం టాలీవుడ్ బాలీవుడ్ సినిమాల్లో నటించినప్పుడు కూడా లేదన్నారు. సామాజిక సేవకు ఉన్న ప్రత్యేకత వేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్ రెడ్డి,ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్,మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజు, స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భరత జాతి వీరత్వానికి ప్రతీక "చత్రపతి శివాజీ"

### – మల్కాజిగిరి ఏసిపి పురుషోత్తం రెడ్డి



**మౌలాలి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):** భరత జాతి వీరత్వానికి ప్రతీక చత్ర పతి శివాజీ అని మల్కాజిగిరి ఏసిపి పురుషోత్తంరెడ్డి అన్నా రు. సోమవారం భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మౌలాలి హనుమాన్ నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఏసిపి పురు షోత్తం రెడ్డి చత్ర పతి శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ..మరాఠా రాజ్య స్థాప కుడు ఛత్రపతి శివాజీ జయంతిని దేశమంతటా ప్రతి యేటా ఎంతో ఘనం గా నిర్వహిస్తారన్నారు. ఛత్రపతి శివాజీ భవాని దేవి భక్తుడైనప్పటికీ మొఘలులపై అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించా డని తెలిపారు. గౌరవ అతిథులు,బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మేకల మోహన్ యాదవ్ లు మాట్లాడు తూ..ఛత్రపతి శివాజీ లౌకిక పాలకుడని కొని యాడారు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి ప్రజలందరికి సమా న గౌరవం కల్పించారన్నా రు. నిస్వార్థంగా ప్రజలకు చేసిన సేవలతోనే ఆయన ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వంశీ ధర్ రెడ్డి, ఉడుత నవీన్, రాజు యాదవ్, వేణు, మనోజ్, సతీష్, ధనరాజ్ యాదవ్ శ్రావణ్, మహేష్, టిల్లు, హరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## గాంధీనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**మౌలాలి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుక సోమవారం మౌలాలి మహాత్మా గాంధీ నగర్ లో ఘనంగా జరిగింది. గణేష్ రావు ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహాత్మా గాంధీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ..తల్లి జిజియా బాయ్ ప్రత్యేకంగా తర్ఫీదు నిచ్చి తీర్చిదిద్దిన గొప్ప వీరుడు చత్రపతి శివాజీ మహా రాజ్ అన్నారు. ఆయనవీరోచిత గాధ ప్రతి భారతీ యుడు ఆదర్శంగా తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మహేష్, రమేష్, సుధాకర్,సాగర్,రవి, సత్యనారాయణ, బాల రాజు, చారీ, మధు, రాజా రాం, ప్రియతం తదితరు లు పాల్గొన్నారు.

## నిరాశ్రిత బాలలకు నూతన దుస్తుల పంపిణీ




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్, కళాతపస్వి, సినీ దర్శకు డు కె.విశ్వనాథ్ జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం మల్కాజిగిరికి చెందిన "సురభి వారధి ఫౌండేషన్" ఛైర్మన్ డాక్టర్ ఎం బీ ఆర్ కామేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిరాశ్రిత బాలలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు కామేశ్వర్ రావు మాట్లాడుతూ... భరత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని,అలాగే తెలుగు కళామ తల్లి ముద్దు బిడ్డ, సినీ దర్శకుడు విశ్వనాథ్ అని వారు, ప్రజలకు అందిం చిన సేవలే తమ లాంటి వారికి స్ఫూర్తి దాయకమన్నారు. ఆ మహానీయుల పుట్టిన రోజు నాడు తమ వంతుగా నిరాశ్రిత బాలల కు నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. రూ 15,0000 విలువగల కొత్త బట్టలను 3 తరగతి నుండి కాలేజ్ చదువుతున్న 50 మంది నిరాశ్రిత పిల్లలకు ఇవ్వ డం జరిగిందని చెప్పారు. పుట్టిన రోజు నాడు డబ్బులు వృధా చేయ కుండా, నలుగురికి ఉప యోగకరమైన ఇలాంటి సేవా కార్యక్ర మాలకు కేటాయించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క రూ తమ ఇంట్లో జరిగే చిన్న చిన్న శుభ కార్యా లకు గుర్తుగా పేద వారికి, అనాధ పిల్లలకి, వృద్ధాశ్ర మాలకు ఏదో ఒక ప్రాం తంలో, తమకు తోచిన రీతిలో సహాయ సహకా రాలు అందించాలని ఆయన కోరారు. ఇలా చేయడం వలన బలమైన, సంతోష కరమైన, ఆరోగ్య ప్రదమైన సమాజం ఏర్ప డుతుందని డాక్టర్ కామే శ్వర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ప్రతినిధులు సునీ త, జి.వెంకట్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు

## అన్ని డివిజన్‌ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

- బడ్జెట్‌లో అన్ని డివిజన్‌లకు సమానంగా నిధులు కేటాయించాలి
- సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధి లోని అన్ని డివిజన్ ల అభివృద్ధి కి సమ న్యాయం చేకూరే విధంగా సమానంగా బడ్జెట్ లో నిధులు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే, మల్కాజిగిరి నియోజక వర్గం సమస్య లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివిధ డివిజన్ లలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కన్వర్జేషన్ మీటింగ్ పెట్టడం లేదని, బడ్జెట్ శాంక్షన్ అయినా పనులు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి నియోజక వర్గంలోని 6 యుపీ హెచ్ సీ సెంటర్ల కోసం, అలాగే గ్రంథాలయ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. సఫిల్ గూడ లేక్ వద్ద నీళ్ళను ఎస్ టి పి లోకి మళ్ళించే ప్రదేశంలో పేర్కొన్న షిల్ట్ ను తొలగిం పుకు చర్యలు తీసుకోవా లని కోరారు. కాలనీలలో రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ, సరిగ్గా లేనప్పుడు బహుళ అంతస్థుల భవన నిర్మా ణాలకు అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నిం చారు. పారిశుద్ధ్య నిర్వ హణకు సరిపడా కార్మికు లు లేరని అదనంగా కేటాయించాలన్నారు. జిహెచ్ఎం సిలో పెద్ద కాంట్రాక్టర్ లకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని, చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ప్రజల సమస్య లను మేయర్ గద్వాల విజయ లక్ష్మి దృష్టికి తీసుకు వచ్చారు.

# నటుడు పులికొండ కోటేశ్వరరావుకు డాక్టరేట్




**ఖైరతాబాద్: ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** గత 20 సంవత్సరాలుగా సినీ రంగంలో విశిష్ట సేవలను అందిస్తున్న పులికొండ కోటేశ్వరరావుకు ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ గుర్తించి గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ మేరకు గడిచిన 14వ తారీఖున గచ్చిబౌలిలోని సిగ్నేచర్ అవెన్యూ ఆడిటోరియంలో మనం ఫౌండేషన్ చైర్మన్ ఆర్ ఎస్ కుమార్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ ఆకుల రమేష్, పంచాయతీ రాజ్ శాఖ మాజీ డైరెక్టర్ యాదయ్య గౌడ్ లు ఈ డాక్టరేట్ ను ఆయనకు ప్రదానం చేసినట్లు తెలిపారు. నటుడుగా, ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ గా, నిర్మాతగా సేవలను అందిస్తున్న తనను గుర్తించి డాక్టరేట్తో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. డాక్టరేట్ అందించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ డాక్టరేట్ తో తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో శక్తి వంచన లేకుండా కృషిచేసి సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు కోటేశ్వరరావు కు అభినందనలు తెలిపారు.

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను సవరించాలి

### – ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శివా రెడ్డి



**ఖైరతాబాద్: ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో ప్రభుత్వ విద్య నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని, విద్యలో అసమానతలు పెరిగాయని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శివా రెడ్డి అన్నారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేవని, తరగతి గదులతో పాటు ఉపాధ్యాయులు కూడా లేరని, సౌకర్యాలు ఉ ండవన్నారు. ఫలితంగా అనేక పాఠశాలలు మూతపడే స్థితికి వచ్చాయన్నారు. రోజు రోజుకు విద్యార్థుల డ్రాపౌట్స్ పెరుగుతున్నాయన్నారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం పలువురు విద్యావంతులతో కలిసి విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, తీరుతెన్నులను విశ్లేషించి రిపోర్టు తయారు చేశామన్నారు. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యావ్యవస్థలో అనేక అసమానతలు ఉన్నట్లు గుర్తించామని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ విద్య అనేది లేకుండా పోతుందన్నారు. ప్రాథమిక విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. ప్రభుత్వం ఆ హక్కులను ప్రజలకు అందించడంలో సరైన మార్గాలను అన్వేషించడం లేదన్నారు. ఇతర దేశాల్లో హైస్కూల్ స్థాయిలో వొకేషనల్ విద్యను అందిస్తారని, అలాంటి వ్యవస్థ ఇక్కడకు తీసుకురావడానికి టీడీఎఫ్ కృషి చేస్తుందన్నారు. ఈ నెల 21, 22వ తేదీల్లో హైటెక్ సిటీలోని వెస్టిన్ హోటల్లో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సహకారంతో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఆస్ట్రియా, జర్మని దేశం నుంచి నిపుణులు వస్తున్నారని తెలిపారు. ఈ సదస్సును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో టీడీఎఫ్ జాతీయ చైర్మన్ గోనా రెడ్డి, టీడీఎఫ్ యూఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు మధు కె. రెడ్డి, జాతీయ అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ డాక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మురళీ చింతలపాణి, సీఐఐ మాజీ చైర్మన్ అనిల్ ఏపూరు తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి రాజకీయ

# పార్టీ యాదవులకు రెండు సీట్లు కేటాయించాలి

### – యాదవ హక్కుల పోరాట సమితి



**ఖైరతాబాద్: ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి)** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ యాదవులకు రెండు సీట్లు కేటాయించాలని యాదవ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ.. స్వాతంత్రం సిద్ధించినప్పటినుంచి ఖమ్మం ఎమ్మెల్యే, ఎంపీ సీటును యాదవులకు కేటాయించలేదని ఈసారి కాంగ్రెస్ పార్టీ నాగం సీతారాములకు ఎంపి గా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మందాడి అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో యాదవుల జనాభా ప్రాతిపాదికన కార్పొరేషన్ పదవులతో పాటు ఇతరపదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిగ శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రవి యాదవ్, ఐటీ కన్వీనర్ పవన్ యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పానగర్‌లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఝరాసంగం, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల్ పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బసవలింగ అవధూత గిరి మహారాజ్ పాల్గొన్నారు. తదనంతరం చత్రపతి శివాజీ సేవలను కొనియాడారు. శ్రీ చత్రపతి శివాజీ భారతదేశాన్ని మొఘలుల బారి నుండి విముక్తి చేసి, మరాఠా సామ్రాజ్యానికి పునాది వేశాడు. మొఘలులకు వ్యతిరేకంగా యుద్ధానికి దిగిన శివాజీ శౌర్య పరాక్రమాలు చరిత్రలోని బంగారు పుటలలో నిక్షిప్తమయ్యాయి. భారతదేశంలో శివాజీ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. నేటికీ ఛత్రపతి శివాజీని శౌర్యానికి ప్రతీకగా చెబుతుంటారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రతియేటా ఫిబ్రవరి 19న జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శంకర్, రాజ్ కుమార్ స్వామి, చంద్రకాంత్ పాటిల్, వేణు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్న జాతరలో పాల్గొన్న

# నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి

### – శివంపేట మండల పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలంలోని పిల్లుట్ల,పాంబండ గ్రామాలలో జరుగుతున్న మల్లన్న జాతర కళ్యాణ మహొత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుహాసిని రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,పిలుట్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి,పాంబండ అధ్యక్షులు మైసయ్య యాదవ్,కాంగ్రెస్ నాయకులు వరాల గణేష్, గౌరీశంకర్, కే,వెంకటేష్,వజ్జ శ్రీను,భరత్,బండారి నాగేష్,రెండు గ్రామాల యాదవ సంఘం సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# దుబ్బాక సేవాదళ్ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి నియామకం




**రాయపోల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** రాయ-పోల్.కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గం సేవాదళ్ జనరల్ సెక్రెటరీ గా రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన గొర్రె మహేందర్ రెడ్డి ని సోమవారం నియమించినట్లు సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గొర్రె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గం సేవాదళ్ జనరల్ సెక్రెటరీ గా నియమించినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ రెడ్డి కి, డిసిసి ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు హనుమండ్లకాడి కిష్టారెడ్డి కి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# సబ్బుబిళ్ళ మీద శివాజీ చిత్రం వేసిన రామకోటి రామరాజు

**రాయపోల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సబ్బుబిళ్ల మీద శివాజీ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి సోమవారంనాడు ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి భారతీయుని గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు చత్రపతి శివాజీ అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు, ఓటమి ఎరుగని ధీరుడు అన్నాడు. దైవభక్తికి మహిళల పట్ల అకుంటిత భావం కలిగిన వాడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ అన్నారు. గత సారి 55కిలోల బియ్యంతో భారీ చిత్రాన్ని చిత్రించానన్నాడు.



## చేర్యాల తహసీల్దార్‌గా సమీర్ అహ్మద్‌ఖాన్ బాధ్యతలు స్వీకరణ



**చేర్యాల ప్రజాజ్యోతి** :చేర్యాల తహసీల్దార్ గా సమీర్ అహ్మద్ ఖాన్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన జోగినిపల్లి రాజేశ్వర్ రావు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో విధులు నిర్వహించిన సమీర్ ఖాన్ చేర్యాలకు బదిలీపై వచ్చారు.

## బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం

– బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి గొర్ల అయిలేష్ యాదవ్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో సోమవారం బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ 93 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన సమగ్ర కుల గణన 2024 లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో తిరిగి జరగడం చారిత్రాత్మక నిర్ణయంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి గొర్ల అయిలేష్ యాదవ్ అన్నారు. అదేవిధంగా కేంద్రంలో అధిక జనాభా కలిగిన బీసీలకు ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెరుమాండ్ల నర్సాగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో పార్లమెంట్ సమావేశంలో సమగ్ర కుల గణన తీర్మానం చేయాలని అన్నారు. బీసీ సంఘం నాయకులు బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు జనాభా తమాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఉద్యమ నాయకులు మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ లో జ్యోతిబాపూలే, బిపి మండల్ విగ్రహాలను నెలకొల్పాలని, విద్య ఉద్యోగాలలో జనాభా తమాషా పద్ధతిన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, బీసీ నాయకులు వలస సుభాష్, అశోక్ యాదవ్, అక్కు శ్రీనివాస్, బంక చందు యాదవ్, జక్కుల రమేష్ యాదవ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, చేరాల తిరుపతి, వల్లపు రాజు యాదవ్, ఈసంపల్లి శ్రీనివాస్, మార్క తిరుపతి, కొలిపాక అశోక్, బంగారపు రాజయ్య, చోక్కాం గణేష్, బాలరాజ్, కాసవేణి వెంకటయ్య, సలేంద్ర రాజు యాదవ్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మైదం శెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ తహశీల్దార్ శ్రీనివాస్‌ను సన్మానించిన బాలచందర్ గౌడ్

**గజ్వేల్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి )** గజ్వేల్ నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను సోమవారం ఐ ఓ సీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కో కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్ ఈ సందర్భంగా బాల చందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరంగా సేవలు అందజేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



## సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభం

– ప్రత్యేక అధికారి వ్యవసాయ అధికారి బోగేశ్వర్



**కోహెడ, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి 10 లక్షల రూపాయలతో.. మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను, సోమవారం కోహెడ మండలంలోని మైసంపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి వ్యవసాయ అధికారి బోగేశ్వర్, మరియు కార్యదర్శి రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మంద ధర్మయ్య పార్టీ కార్యకర్తలతో హాజరయ్యారు. వాటితో పాటు మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు బందేల బాలకిషన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖా అధ్యక్షులు ఇట్టవెని తిరుపతి, పోలోజు సుదర్శన్, సంగం కిషన్, లింగారావు, రాకేష్, మహేష్ యాదవ్, శ్రీనివాస్, మధుసూదన్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి తదతరులున్నారు.

## ఇందిరాగాంధీ విగ్రహ ప్రతిష్ట



**చిన్నకోడూర్, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు మాట్లాడుతూ భారతదేశంలో ఉక్కు మహిళ పేరుపొందిన దేశం తోలి మహీళ ప్రధాని స్వర్గీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసరి మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ మాజి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి , మండల సీనియర్ నాయకులు పోచమల్లు, వెంకటేష్, కనకయ్య, రాజయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్



**చేర్యాల ప్రజాజ్యోతి** :చేర్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఐదవ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ ఆడెపు చంద్రయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగుల వెంకటేష్ చేరారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు బనుక శివరాజ్, డైరెక్టర్ కొమ్ము రవి పుర్మఆగంరెడ్డి పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవిలు మంజ మల్లేశం , ముస్త్యాల యాదగిరి రంగు శివ శంకర్ గౌడ్ తాళ్లపల్లి వెంకటేష్ గౌడ్ రఘువీర్ కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు కర్క సంతోష్ రెడ్డి భూమని బాలరాజు వినీత్ గద్దల మహేందర్ తాళ్లపల్లి వీరేందర్ ఎర్రబచల శ్రీకాంత్ జిల్లా నాయకులు మండల నాయకులు మండల యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైనా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట ఫిబ్రవరి19( ప్రజాజ్యోతి)** మండలంలోని ఎల్లారెడ్డిపేట తాజా మాజీ సర్పంచ్ సిరినేని గోవర్ధన్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, ఎంపీటీసీ వేల్పుల స్వామి, నాయకులు బుర్ర నర్సింహులు, నరేందర్ గౌడ్, మోహినోద్దీన్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**తొగుట ఫిబ్రవరి19 (ప్రజాజ్యోతి):** కాన్గల్ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పౌరుడు శివాజీ జీవన విధానాన్ని అలవర్చుకోవాలి శివాజీ లాగా పట్టువిడని విక్రమార్కుడులా సమస్యను ఎదుర్కోవాలన్నారు కార్యక్రమాన్ని నిర్వహించిన శివాజీ యూత్ సభ్యులను అభినందించుతూ గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు ఛత్రపతి శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాదారం ప్రశాంత్, లింగుపల్లి బాలరాజ్, పోతురాజు యాదగిరి,కాముని స్వామి,తరిగొప్పుల స్వామి మరియు శివాజీ సభ్యులు,చరణ్, మనోజ్,నర్సింలు ( లడ్డు ),సాయి ,రామ్,వంశీ రంజిత్ ,గౌతం, నవీన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వీర నగర్ గ్రామంలో బీరప్ప పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

రాయపోల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి,: రాయపోలు మండలం వీరనగర్ గ్రామంలో బీరప్ప పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం బీరప్ప కామరతి



వివాహం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ-స్తులు మాట్లాడుతూ పిల్లాపాపలతో, పంటలను సమృద్ధిగా పండేలా దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**
దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ మండలాలలో సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఉపాధి హామీ



నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మూసాపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ లు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోధ్యకు తరలిన బిజెపి నాయకులు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి:**
అయోధ్యలో బాలరాముడిని దర్శించుకునేందుకు వనపర్తి పట్టణ బిజెపి నాయకులు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం



నుండి తరలి వెళ్లారు.అయోధ్యకు వెళ్లే వాహనాలకు వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ప్రత్యేక పూజలు చేసి సాగనంపారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బంగారు శృతి గారిని గెలిపించాలని, ఆ రాముని ఆశీస్సులు తీసుకొని రావాలని కోరినారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులతో వనపర్తి అసెంబ్లీ నుండి 192 మంది కార్యకర్తలు రాముని అభిమానులు బయలుదేరినారు.అయోధ్య యాత్ర నిర్విఘ్నంగా పూర్తి చేసుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వంలో గత పదేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, అయోధ్య రామ మందిరం మోడీ వల్లనే సాధ్యమైనదని అన్నారు.జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు, రైల్వే లు మోడీ ప్రభుత్వం లో ఎంతో అభివృద్ధి చెందాయని, స్థిరమైన ప్రభుత్వం ఉన్నందువల్లనే దేశం అభివృద్ధి సాధ్యమైందని, దీనికి కారణమైన నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడానికి అయోధ్య బాల రాముడు ఆశీస్సులు అందించాలని దేవుని కోరారు.రాము రామ్ రెడ్డి,మధు రెడ్డి, బక్క శీను అయోధ్యకు బయలుదేరినాడు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బాసశెట్టి శ్రీనివాసులు,బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకరు,పూతలపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో సబ్సిడీ గొర్రెల పంపిణీలో అవినీతి జరగలేదు

### సహకార చట్టం ప్రకారం.. చనిపోయిన వారి స్థానంలో నామినికి యూనిట్ పంపిణీ సక్రమే పనిగట్టుకుని యాదవుల గొర్రెల పంపిన పై ఆరోపణలు చేయడం విచారకరం. వనపర్తి జిల్లా గొర్రెల సహకార సంఘం యూనియన్ అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):**
జిల్లాలో సబ్సిడీ గొర్రెల పంపిణీలో ఎక్కడ అవినీతి జరగలేదని జిల్లా గొర్రెల సహకార యూనియన్ అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్ అన్నారు. కాగ్ నివేదిక వనపర్తి జిల్లాల్లో గొర్రెల పంపిణీలో అవినీతి అని పేపర్లో వార్తలు రావడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. వనపర్తి జిల్లాలో అర్హులైన గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ జరిగిందని ఎక్కడ కూడా అవినీతి జరగలేదని ఆయన ఆరోపించారు. మొదట విడుదల మూడు సంవత్సరాల క్రితం 31, 250 రూపాయలు డీడీలు చెల్లించుకొని 12500 యూనిట్లు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన గొర్రెలను సద్వినియోగం చేసుకొని కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరిగింది. రెండో విడతలో 43 వేల 750 రూపాయలు డీడీలు చెల్లించి దాదాపు1500 యూనిట్లు లబ్ధిదారులకు గొర్రెలు పొందారని ఎక్కడ కూడా గోల్ మాల్ చేయలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం పంపించేసిన గొర్రెలను ఉత్పత్తి చేసి ఆర్థికంగా ఎదిగేందుకు వాటికి జన్మనిచ్చిన గొర్రెలను లావాదేవీలు చేసుకున్నమే తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వం పంపించే టైములో అవినీతికి పాలపడలేదని ఆయన అన్నారు. దేశంలోనే అత్యధికంగా గొర్రెల ఉత్పత్తి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని



అందుట్లో వనపర్తి నెంబర్ వన్ గా నిలిచిందని ఆయన అన్నారు. ఎవరైనా లబ్ధిదారుడు గొర్రెల పంపిణీ కన్నా ముందు చనిపోతే సహకార చట్టం వంశవృక్షం నిబంధనల ప్రకారం వారిని నామిని కి కేటాయించాలని నిబంధనలను ఉందని అలాంటిది కూడా కాగ్ నివేదిక తప్పు పడటం ఎంతవరకఉ సమంజసం అని ఆయన అన్నారు. గొర్రెల పంపిణీలో ఎంతటి వారైనా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడితే శిక్షించొచ్చని కానీ కొండను తవ్వి ఎలకను పట్టినట్లు ఒక సంచార జీవనం సాగిస్తున్న గొల్ల కురుమలపైన అవినీతి మరక వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. సబ్సిడీతో కూడిన గొర్రెలు లబ్ధిదారులు పొందారు ఉత్పత్తి భారీగా చేసుకొని ఆర్థికంగా బలపడారు ఆయన అన్నారు. రాజకీయా నాయకులు కొంతమంది గొల్ల కురుమలను అబాసపాలు చేసేందుకు అవినీతి రంగు పులుమకూడదని ఆయన అన్నారు.

# పదవ,ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):**
మార్చి, 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు, ఫిబ్రవరి, 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి, 28 నుండి మార్చి 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉంటాయని, మార్చి, 18వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు లైన్ డిపార్ట్మెంట్ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.సరిపడా బెంచీలు,సిసి కెమెరాలు, తాగు నీరు, విద్యుత్, లైట్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచటం, పరిసరాలు పరిశుభ్రంగా చేయించుకోవటం,ప్రథమ చికిత్స వంటి అన్ని మౌలిక వసతులు ఉండాలని ఆదేశించారు. ప్రశ్న పత్రాల కస్టడీ సెక్యూరిటీ రూమ్, ఉదయం నిబంధనల మేరకు ప్రశ్న పత్రాల తరలింపు, సిసి కెమెరాల ముందు మాత్రమే ప్రశ్న పత్రాలు తెరవడం వంటి జాగ్రత్తలు ముందస్తు గా చేపట్టాలని సూచించారు.పరీక్షలు నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్ లు మూసి ఉంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సమయానికి ఆర్టీసి బస్సు లు నడపాలని సూచించారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని,ఎట్టిపరిస్థితుల్లో చిట్టిలు, మాల్ ప్రాక్టీస్ నడవటానికి వీలు లేదన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్యం పై బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.ఫిబ్రవరి 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షకు వనపర్తి జిల్లాలో మొదటి సంవత్సరం 6576 మంది విద్యార్థులు,5881 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వెరసి 12,457 మంది



విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మార్చి 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు 6906 మంది రెగ్యులర్ విద్యార్థులు, 63 మంది ప్రైవేట్ విద్యార్థులు ఈసారి పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు చెకింగ్ పకడ్బందీగా చేయటం, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వేసవి కాలంలో పరీక్షలు జరుగుచున్నందున తాగునీరు, ప్రథమ చికిత్సలో సరిపడా ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచటం జరగాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):**
ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న ప్రతి యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్లను సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించిన తుది జాబితా విడుదల తర్వాత ఆయా జిల్లాలలో భారీగా కొత్త ఓటర్ల నమోదు, తొలగింపు కొరకు దరఖాస్తులు రావటం పై వికాస్ రాజ్ ఆరా తీశారు.పార్లమెంట్ ఎన్నికలకు తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేసుకోవాలని,ఎన్నికల సిబ్బంది వివరాలు తీసుకొని ఎపిక్ నెంబరుతో సహా ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలనీ తెలిపారు.పోస్టల్ ఓటుకు ఈ వివరాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఆగ్జలరి పోలింగ్ స్టేషన్ ల అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రచురించి అన్ని పోలింగ్ స్టేషన్లు,రాజకీయ పార్టీలకు పంపించడం జరిగిందన్నారు.ఓటర్లు జాబితాను పరిశీలించుకొని తమ పేరు ఉందా లేదా ఏదైనా తప్పులు ఉన్నాయా పరిశీలించుకోవాలి అన్నారు.కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారికి ఎపిక్ కార్డుల ముద్రణకు పంపడం జరిగిందని పోస్ట్ ద్వారా వారి ఇంటికి చేరుతాయని తెలిపారు.ఒకవేళ ఎవరిదైనా ఎపిక్ కార్డు పోగొట్టుకొని ఉంటే వారు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని




తెలియజేశారు.చనిపోయిన ఓటర్లు, లేదా డూప్లికేట్ ఓటర్లు ఉంటే సంబధిత బి.ఎల్.ఒ లకు లేదా తహాశీల్దార్లు ఫారం 7 ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు.వనపర్తి జిల్లాలో తుది ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత ఇప్పటి వరకు 4431 దరఖాస్తులు వచ్చాయని ఇందులో ఫారం 6,7,8 ఉన్నట్లు తెలియజేశారు.ప్రతి దరఖాస్తును ఎ.ఈ.ఆర్ ఒ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న వాటికి జాబితాలో చేర్చడం, డూప్లికేట్, మరణించిన, పోలింగ్ స్టేషన్ మార్పులను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఈ.వి.యం మొదటిస్థాయి పరిశీలన పూర్తి చేసుకోవడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ పుట్టినరోజు వేడుకలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** హైందవ జాతి రక్షణే ధ్యేయంగా ప్రజల గుండెల్లో నిద్రించిన ధీరుడు, చత్రపతి శివాజీ జయంతి వేడుకలను దేవరకద్ర నియోజకవర్గంలోని




వివిధ గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ధర్మ రక్షణే ధ్యానంగా తపించిన ధర్మవీరుడు, హిందుత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన శత్రు భయంకరుడు, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. అనంతరం గ్రామాలలో శోభాయాత్ర నిర్వహించారు. యువకులు డి.జే సౌండ్, పాటలతో డ్యాన్సులు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది: ఎస్పీ. రక్షిత మూర్తి

### –ప్రజావాణికి 10 ఫిర్యాదులు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి19( ప్రజా జ్యోతి):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు



తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 10 ఫిర్యాదిదారులు వచ్చారన్నారు. 1పరస్పర గొడవలు, 2 భార్యాభర్తల ఫిర్యాదులు, 7 భూ తగాదా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## డిటీఓగా మానస బాధ్యతలు

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా నూతన రవాణా అధికారి డిటిఓ. మానస సోమవార%శీ% బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందజేశారు.



# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి

### ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

### –జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఒక నమ్మకంతో ఫిర్యాదు దారులు వస్తారని వారి నమ్మకాలను నిలబెట్టే విధంగా జిల్లా అధికారులు అందరూ విధిగా పాల్గొని తమ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సోమవారం ఉదయం ఐ డి ఓ సి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ పౌరుల నుండి వచ్చిన ప్రజావాణి అర్జీలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎమ్ నగేష్ తో కలిసి స్వీకరించారు. వచ్చిన ప్రజావాణి అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. నేడు మొత్తం 51 ప్రజావాణి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి హాజరు కాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీన స్థానిక సురవరం ప్రతాప రెడ్డి టౌన్ హాల్లో ప్రేరణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులు అందరూ ప్రేరణ తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎమ్ నగేష్, ఆర్ డి ఓ పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ముగిసిన చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### బండలాగుడు పోటీలలో మొదటి విజేత యాదిరెడ్డిపల్లి

### కబడ్డీలో మొదటి విజేత మూలమళ్ల

దేవరకద్ర, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) మూడు రోజుల నుండి ప్రారంభమైన అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలో



వెలసిన చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు జిల్లా స్థాయి కబడ్డీ, ఎద్దుల బండలాగుడు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. కబడ్డీలో 32 జట్లు పాల్గొనగా మొదటి విజేతగా మూలమళ్ళ జట్టు (25) వేలు, రెండో విజేతగా రావుల పల్లి ( 15 వేలు), మూడవ విజేతగా కంచిరావు పల్లి (8 వేలు) నాలుగవ విజేత రాచాల (4 వేల, రూపాయలు) జట్లు నిలిచాయి. ఎద్దుల బండలాగుడు పోటీలలో 8 జట్లు పాల్గొనగా మొదటి విజేత అఖిలేష్ రెడ్డి, యాదిరెడ్డి పల్లి గ్రామం నాగర్ కర్నూల్ జిల్లా (60 వేలు) రెండో విజేతగా తోట తిరుపాల్రెడ్డి నేడు మేడి మాకులపల్లి గ్రామం అనంతపురం జిల్లా (40 వేలు), మూడవ విజేతగా డాక్టర్ గురునాథం, డోన్ మండలం నంద్యాల జిల్లా (30 వేలు) నాలుగవ విజేత పావులూరి వీరస్వామి చౌదరి, బల్లికుర్వ గ్రామం బాపట్ల జిల్లా (20 వేలు) జట్లు నిలిచాయి. గెలుపొందిన వారికి నగదుతో పాటు షీల్డ్ లను సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదవండి వంద శాతం ఉత్తీర్ణత సాధించండి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### 10% ఉత్తీర్ణత సాధిస్తే 2 లక్షల 116 రూపాయలు బహుమతి

### 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** రానున్న10 తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివితే 100 శాతం ఉత్తీర్ణత సాధించగలుగుతారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. త్వరలోనే రానున్న పదో తరగతి పరీక్షల కోసం సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇన్చార్జి చల్లా వంశీచందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్యూఐ నాయకుల ద్వారా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 500 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏమాత్రం ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఇష్టంతో చదువుకోవాలని సూచించారు. ఇష్టంతో చదివితే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పెద్ద కష్టమేమీ కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తోందని గుర్తు చేశారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు నిపుణులైన ఉపాధ్యాయులు ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ అందించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అనేక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన వెల్లడించారు. సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఈ నియోజకవర్గంలో ఉన్న పదవ తరగతి విద్యార్థులు రానున్న10 తరగతి వార్షిక పరీక్షలలో 10% ఉత్తీర్ణత సాధిస్తే 10% సాధించిన విద్యార్థులలో డీప్ ద్వారా ఒక విద్యార్థికి రెండు లక్షల 116 రూపాయలు అందచేయడం జరుగుతుందని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి తెలిపినట్టు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలియజేశారు.



పరీక్షల సందర్భంగా ఏదైనా అవసరమంటే తనవంతు సహాయం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ ఎస్ యూ ఐ నాయుడు అఫ్రోజ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయ రవికుమార్, నాయకులు ఆనంద్ గౌడ్, కల్లూరి గోవర్ధన్, బోయ వెంకటేష్ ,కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్ ,వాకిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!!

**హైదరాబాద్,ఫిబ్రవరి19:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరపనున్నారు. అలాగే నామినేటెడ్ పదవులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఎంపీ అభ్యర్థులపై ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఎంపీ అభ్యర్థులపై కొంత వరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పదవుల కోసం కూడా పోటీ పెరిగింది. ఎమ్మెల్యే టిక్కెట్ దక్కని కొందరు కీలక నేతలు ఇప్పుడు ఎంపీ టిక్కెట్ రేసులో ఉన్నారు. చాలాకాలం నుంచి పార్టీలో పనిచేస్తున్నా ఎమ్మెల్యే టిక్కెట్ దక్కిని నేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఈ అంశాలపైనా ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారని తెలుస్తోంది.

## ఇద్దరు విద్యుత్ డీఈలపై వేటు

**హైదరాబాద్,ఫిబ్రవరి19:** విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఇద్దరు డీఈలపై వేటు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ అయ్యారు. కాగా.. ఎల్ సీలు తీసుకోవడం, నిరంతర విద్యుత్ సరఫరాలో గోపాలకృష్ణ నిర్లక్ష్యం బయటపడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రమైన గచ్చిబౌలి డీఈగా గోపాలకృష్ణ దీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. అయితే ఆయనపై ఇంతకుముందు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆయన అలానే కొనసాగాడు. కానీ ఈసారి మాత్రం ఆయన చర్యలను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది.మరోవైపు మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు.. వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్య పాత్ర వహించడంతో ఆయనకు వేటు తప్పలేదు. చేసిన నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించుకున్నారు. మరోవైపు.. సైబర్ సిటీ, నల్లగొండ ఎస్ఈలకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చారు అధికారులు. దక్షిణ డిస్కం సీఎండి ముశ్రాఫ్ అలీపై కఠిన చర్యలు తీసుకోనుంది.

## పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలి

### కాటన్ కార్పొరేషన్‌ను కోరిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఫిబ్రవరి19:**
తెలంగాణలో పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ను కోరారు. ఈ వాన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తము 44.92 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని.. 25.02 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగలదని అంచనా వేసినట్లు చెప్పారు. తదనుగుణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 285 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 8569.13 కోట్లు వెచ్చించి.. 12.31 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని దాదాపు 5,36,292 రైతుల వద్ద నుండి సేకరించినట్లు తెలిపారు. ప్రైవేట్ ట్రేడర్స్ ద్వారా మరో 4.97 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు.అయితే ఇంకా కొన్ని జిల్లాలలో పత్తి మూడవసారి ఏరివేత దశలో ఉండగా.. కొన్ని ప్రాంతాలలో రైతుల వద్ద మొదట మరియు రెండవసారి తీసిన పత్తి మొత్తం కలిపి దాదాపు 71 లక్షల క్వింటాల వరకు ఉంటుందని అంచనా వేశారు. గత 15 రోజులుగా ప్రపంచ మార్కెట్లో కూడ పత్తికి డిమాండ్ పెరిగిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా కొనుగోళ్లను నిరాటంకంగా మరియు వేగవంతముగా కొనసాగించాలని మంత్రి కోరారు. సీసీఐ సందర్భములో కొనుగోళ్ల నుంచి తప్పుకుంటే మార్కెట్ లో ధరలు తగ్గే ప్రమాదము ఉందని.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పత్తి రైతులకు ఆహ్వానించదగ్గ పరిణామం కాదని తెలిపారు. ఒకవేళ ఒకటి రెండు సందర్భాలలో పత్తి నాణ్యత ప్రమాణాలకు తగట్టుగా రాని ఎడల సీసీఐ ప్రమాణాల ప్రకారం ధరలు నిర్ణయించి కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేశారు.



# విజయ సంకల్ప్ యాత్రను జయప్రదం చేయండి

### –బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ

### మఖ్తల్ లో విజయ సంకల్ప యాత్ర వాల్ పోస్టర్ విడుదల

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా బిజెపి ఆధ్వర్యంలో చేపట్టనున్న విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాజీమంత్రి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని రోడ్డు భవనముల శాఖ అతిథిగృహంలో పార్టీ నాయకుల తోకలిసి విజయ సంకల్పయాత్ర గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె విజయ సంకల్ప యాత్ర విశేషాలు,ఎజెండా అంశాలను ఆమె మీడియాకు వివరించారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 5 క్లస్టర్ల పరిధిలో ఈ విజయ శంకల్ప యాత్ర ఈనెల 20న ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో మూడు రోజుల పాటు విజయ సంకల్ప యాత్ర సాగనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 20న మంగళవారం మక్తల్ నియోజకవర్గం పరిధిలోని కృష్ణా మండల కేంద్రం నుంచి ప్రారంభమై... నారాయణ పేట తో పాటు మిగతా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా షాద్నగర్ నుంచి నల్గొండ వరకు సాగుతుందన్నారు. కృష్ణ వద్ద విజయ సంకల్పయాత్ర ప్రారంభోత్సవ వేడుకలకు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల మరో కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు డీకే.అరుణ తెలిపారు వారితో పాటు రాష్ట్ర జిల్లా బిజెపి నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారని అన్నారు. కృష్ణాలో ప్రారంభమైన విజయ సంకల్పయాత్ర మాగనూర్ మీదుగా మఖ్తల్ చేరుకొని మఖ్తల్ లో రోడ్డు షో తోపాటు సమావేశం ఉంటుందన్నారు. అనంతరం ఊట్కూర్ మండల కేంద్రంలో రోడ్ షో సమావేశం అక్కడి నుండి సాయంత్రం నారాయణపేటలో రోడ్డు షో సమావేశం తో తొలిరోజు యాత్ర ముగుస్తుందన్నారు. రాత్రి నారాయణపేటలో బసవ చేసిన విజయ సంకల్ప యాత్ర బృందం బస చేస్తుందన్నారు.21న ధన్వాడ ,మరికల్, దేవరకద్ర, కొత్తకోట మీదుగా మహబూబ్నగర్ చేరుకుంటుందన్నారు. 22న కొడంగల్ నుండి సాయంత్రం షాద్నగర్ చేరుకొని షాద్నగర్లో బస ఉంటుందన్నారు. 23న జడ్చర్లలో రోడ్ షో సమావేశం అనంతరం నాగర్కర్నూల్ జిల్లాలోకి యాత్ర ప్రవేశిస్తుందన్నారు .ప్రతి జిల్లాలో మూడున్నర రోజులపాటు విజయ సంకల్ప యాత్ర కొనసాగుతున్నట్లు డీకే. అరుణ తెలిపారు. బిజెపి చేపట్టిన ఈ విజయ సంకల్ప్ యాత్రలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ళుగా చేసిన అభివృద్ధి పనులు, మోడీ సాహసోపేత నిర్ణయాలతో పాటు ప్రధాని మోడీ గ్యారంటీ 2047 కల్లా వికసిత్



భారత్ ను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆయా నియోజక వర్గాల లో స్థానిక సమస్యలపై ఫోకస్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆ క్రమంలో స్థానికుల నుంచి వినతులు, అభిప్రాయాలూ తీసుకుంటామని అన్నారు. విజయ సంకల్ప యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డికె.అరుణ విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య,మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్,బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కనకరాజు,మఖ్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్ ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవరింటి నర్సింహారెడ్డి,నాయకులు ఎంపిటిసి జి.బలరాం రెడ్డి,మేర్వ రాజు,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి అమలుకు సిద్ధముతున్న మార్గదర్శకాలు

### అర్హులను తేల్చేపనిలో అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇచ్చిన ఆరు హామీలను నెరవేరుస్తామని చెప్పిన రేవంత్ సర్కార్.. చెప్పిన మాట ప్రకారం ఒక్కోహామీని అమలు చేస్తూ వస్తోంది. ఇటీవలే మరో రెండు పథకాల




అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలుపగా.. వాటి అమలుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. అందులో గృహజ్యోతి అమలుకు మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలుకు ముహూర్తం ఖరారైంది. అయితే.. నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినవారికి ఈ పథకం వర్తించదు. ఇప్పటికి ఈ పథకం కోసం కోటి 9 లక్షల, 1255 దరఖాస్తులు రాగా.. వాటిలో 64 లక్షల 57 వేల 891 మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నారు. గృహజ్యోతి అమలుకు ఏటా.. రూ.4,164.29 కోట్ల ఖర్చు ఉంటుందని రాష్ట్ర ఇంధనశాఖ అంచనా వేసింది. అలాగే పథకానికి ఎవరెవరు అర్హులవుతారో తేల్చే అంశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకం అమల్లోకి రానుండగా.. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా పథకం అమలు విషయంలో కొన్ని షరతులు వర్తిస్తాయి. గత ఆర్థిక సంవత్సరం 2022-23 నెలకు సగటున వాడిన విద్యుత్ కు అదనంగా 10 శాతం విద్యుత్ ను మాత్రమే గృహజ్యోతి పథకం కింద ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయనుంది. 2022-23లో నెలకు సగటున 200 యూనిట్లకు మించి విద్యుత్ ను వాడినట్లైతే ఈ పథకం వర్తించదు. లబ్ధిదారుడి రేషన్ కార్డు ఆధార్ తో అనుసంధానమై ఉండాలి. విద్యుత్ బిల్లుల బకాయిలు ఉండకూడదు. నెలకు 101 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను పొందుతున్న ఎస్సీ, ఎస్టీలకు కూడా గృహజ్యోతి వర్తిస్తుంది. 64,57,891 తెల్లరేషన్ కార్డుదారుల్లో.. 34 లక్షల 59 వేల 585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ ను కలిగి ఉంటారు.